తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
శనివారం
23 ఆగష్టు 2025
పేజీలు : 8
Follow :



## అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ పాలన

○ పలు సీసీ రోడ్లకు ప్రారంభోత్సవం ○ ఎమ్మెల్యే పాయం

**బూర్గంపహాడ్ ఆగష్టు 22 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :– ప్రజాభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బూర్గంపహాడ్ మండలంలో పర్యటించిన ఆయన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో పనుల జాతరతో మరింత అభివృద్ధి కి నాంది పలికారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయంవెంకటేశ్వర్లు అన్నారు. బూర్గంపహాడ్ మండల పరిధిలోని సందెళ్ల రామాపురంలో ఓవర్ హెడ్ ట్యాంక్ ప్రారంభం, మొరంపల్లి బంజర గ్రామంలో రైతు కు ఎం జి ఎన్ ఆర్ ఈజిఎస్ ద్వారా సుమారు 7 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన రేకుల షెడ్ ప్రారంభోత్సవం, బూర్గంపహాడ్ గ్రామంలో ని రామాలయం ముందు సుమారు ఎనిమిది లక్షలతో నిర్మించిన సిసి రోడ్ ప్రారంభం, నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో సుమారు 5 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకి వడ్డీ లేని రుణాలు, ఉచిత విద్యుత్ పథకం, సబ్సిడీ గ్యాస్ పథకం, ఇందిరమ్మ ఇల్లు, ఉపాధి హామీ కూలీ మహిళలకు రైతు ఆత్మీయ భరోసా, రైతులకు రైతు భరోసా వంటి





ఎన్నో పథకాలు ఇప్పటికే ప్రవేశపెట్టి ప్రతి ఒక్క పథకం ప్రతిఇంటికి ఏదో ఒక రూపంలో గడిచిన సంవత్సరంలో అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అప్పుల ఊబిలో దించిన మహిళల సంక్షేమమే లక్ష్యంగా ఉచిత బస్సు ప్రయాణం పథకం ప్రారంభించి ఆడపడుచులు రాష్ట్రం అంతా ఎక్కడికి వెళ్ళి నా ఉచితంగా ప్రయాణించే విధంగా ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు రానివారు అధైర్య పడొద్దు అని దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు ఇప్పించే బాధ్యత నాది అని భరోసా ఇచ్చారు. దళారుల మాట నమ్మొద్దు అని నేరుగా తన దృష్టికి ఏ సమస్య అయినా తీసుకురావాలని మరోసారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, లక్ష్మీపురం మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, ఎంపీడీవో జమలారెడ్డి, తాసిల్దార్ ప్రసాద్, పి ఆర్ డి ఈ వెంకటేశ్వరరావు, పి ఆర్ ఏ ఈ చారి, సిడిపిఓ రేవతి, ఏపీవో విజయలక్ష్మి, పినపాక నియోజకవర్గం మిగతా 2లో

ప్రజలకు ఉపాధి కల్పించడం ద్వారా

## పల్లెల్లో ప్రగతి

**పనుల జాతరను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** గ్రామీణ ప్రాంత ప్రజల జీవనోపాదులను మెరుగుపరచడానికి ఉద్దేశించి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున పనుల జాతర కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. ప్రజలకు ఉపాధి కల్పించడం ద్వారా పల్లెల్లో ప్రగతికి ఉద్దేశించిన ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చివ్వెంల మండల కేంద్రంలో పనుల జాతరను ప్రారంభించారు. 2వ వార్డులో వడ్డేపల్లి రాములు అనే లబ్ధిదారు సుమారు 78500 వేల రూపాయల వ్యయంతో నిర్మించుకున్న పశువుల పాకను ప్రారంభించారు. ఈ పశువులపాక నిర్మాణంలో భాగంగా రాములు కుటుంబానికి కూలి కింద 12864 రూపాయలు జమ కాగా, మెటీరియల్ కంపోనెంట్ కింద 65595 రూపాయలు మంజూరు కావడం జరిగింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేపట్టనున్న వాన నీటి సంరక్షణ కట్టడం పనులను . వారంలోపు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాల ఆవరణలో సోక్ పిట్ నిర్మాణాన్ని చేపట్టాలని, నీరు వచ్చి చేరే ప్రదేశంలోనే సోక్ పిట్ నిర్మించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మిగతా 2లో

## టేకులపల్లిలో భారీగా గంజాయి పట్టివేత

○ 2 కోట్ల, 12 లక్షల 47 విలువైన గంజాయి స్వాధీనం

○ ఇల్లందు డిఎస్పీ చంద్రభాను వివరాలు వెల్లడి

**టేకులపల్లి, ఆగస్టు 22 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని ఇల్లందు కొత్తగూడెం ప్రధాన రహదారిలో వెంకట్య తండా సమీపంలో నిషేధిత గంజాయిని అక్రమంగా తరలిస్తుండగా టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ ఆధ్వర్యంలో పట్టుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలు టేకులపల్లి సర్కిల్ ఆఫీసులో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇల్లందు డిఎస్పీ చంద్రభాను వెల్లడించారు. గురువారం సాయంత్రం వెంకటాయ తండా సమీపంలో సిసిఎస్, టేకులపల్లి పోలీసులు సంయుక్తంగా వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానంతో ఓ లారీని( ఆర్ జె 06 జి సి



833) క్షుణ్ణంగా పరిశీలించడంతో అందులో భారీగా తరలిస్తున్న నిషేధిత గంజాయి 424.950 కేజీల గంజాయిని పట్టుకున్నారు. ఈ గంజాయి విలువ రూ. 2 కోట్ల 12 లక్షల 47 వేలు ఉంటుందని తెలిపారు. నిందితులు గంజాయిని కొనుగోలు చేసి ఒడిశా నుంచి భద్రాచలం, పాల్వంచ మీదుగా రాజస్థాన్కు తరలిస్తున్నట్లు వివరించారు. పట్టుబడిన నిందితుల్లో ప్రభు లాల్ గురజార్, శివరాజ్ గురుజార్ లను అదుపులోకి తీసుకున్నారు. రాంబాబు, నారాయణ గుర్జర్ పరారీలో ఉన్నట్టు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో టేకులపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ బత్తుల సత్యనారాయణ, టేకులపల్లి ఎస్ఐ రాజేందర్, బోర్డు ఎస్సై శ్రీకాంత్, సీఐ రమాకాంత్, ఎస్ సి ప్రవీణ్, సిసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజకీయాలలో,క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

**క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా**



**దమ్మపేట ఆగస్టు 22 (జనంసాక్షి):** దమ్మపేట మండలం పెద్ద గొల్లగూడెం గ్రామంలో దమ్మపేట మండలం ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ కు నిర్వహకుల అభ్యర్థన మేరకు అశ్వరావుపేట నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్,మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు కార్యక్రమంలో భాగంగా క్రీడాకారులను పరిచయం చేసుకొని. టాస్ వేసి అనంతరం క్రికెట్ ఆడి అందరినీ ఉత్సాహపరిచారు. నిర్వాహకులు ఏర్పాటు చేసిన వక్క మొక్కలను క్రీడా ప్రాంగణంలో నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దమ్మపేట మండల ఫోటో,వీడియో గ్రాఫర్ల ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయమని. క్రీడల వల్ల అనేక లాభాలు ఉన్నాయని. రాజకీయాలలో,క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని. గెలిచినా ఓడినా ప్రయత్నాన్ని మాత్రం ఆపకూడదని. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి పంచాయతీలో క్రీడా మైదానాలు ఉండాలనీ ఆ నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ అద్భుతమైన నిర్ణయం తీసుకోవడం వల్లనే నేడు మనం ఇంత ప్రశాంతకరమైన వాతావరణంలో అద్భుతమైన క్రీడాప్రంగణంలో క్రీడా పోటీలు నిర్వహించుకోగలుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దారా యుగంధర్,మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు,అంకత ఉమా మహేశ్వరరావు,రావుల శ్రీను,జలగం వాసు,మహిళా నాయకురాలు యాట్ల వెంకమ్మ,అబ్దుల్ జిన్నా,రావూరి వీరయ్య,దారా రాము తదితరులు ఉన్నారు.



# శాంతించిన గోదావరి

**శుక్రవారం సాయంత్రానికి 43. 90 అడుగులకు తగ్గిన నీటిమట్టం..**

**భద్రాచలం ఆగష్టు 22 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భద్రాచలం కు ఎగువనున్న గోదావరి ఉపనదులు శాంతించినందున భద్రాచలం వద్ద 51. 90 అడుగులకు చేరుకున్న నీటిమట్టం క్రమక్రమంగా తగ్గుతున్నది. భద్రాచలం వద్ద గురువారం సాయంత్రం నుండి నెమ్మదిగా తగ్గుతూ శుక్రవారం సాయంత్రా నికి 43. 90 అడుగులకు చేరుకొని మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయిలో కొనసాగుతున్నది. అయితే శుక్రవారం రాత్రికి ప్రథమ హెచ్చరిక కూడా తగ్గి శనివారం నాటికి సాధారణ స్థితికి చేరుకుంటుందని అధికారులు పేర్కొన్నారు. గోదావరి నీటిమట్టం తగ్గటంతో శుక్రవారం నుండి భద్రాచలం నుండి దుమ్ముగూడెం చర్ల వెంకటాపురం తో పాటు చత్తీస్గఢ్ ఒరిస్సా ఆంధ్ర రాష్ట్రాలకు వెళ్లే రహదారు లలో ప్రజల ప్రయాణం ప్రారంభమైంది. భద్రాచలంలో ఉన్న ప్రయాణికులు వివిధ వాహనాల ద్వారా వారి వారి గమ్యస్థానాలకు వెళ్తున్నారు. నీటిమట్టం తగ్గుతూ ఉండటంతో అధికారులు సైతం ఊపిరి పీల్చుకున్నారు. అదేవిధంగా భద్రాచలం లోని లోతట్టు ప్రాంతంలో ఉన్న కాలనీ వాసులకు వరద నుండి ఉపశమయం లభించింది. శుక్రవారం సాయంత్రం 6 గంటలకు భద్రాచలం వద్ద 9, 71, 134 లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతున్నది.

## ఇల్లందు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య సుడిగాలి పర్యేటన

**ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పనుల జాతర లో భాగంగా**
**ఐదు మండలాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన,ప్రారంభోత్సవాలు**
**మంగళ హారతుల పూల వర్షం నడుమ స్వాగతం పలికిన పల్లె ప్రజానికం**
**ప్రజల వద్దకే పాలనను అందించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం:ఎమ్మెల్యే కనకయ్య**



**కామేపల్లి,ఆగస్టు 22 జనంసాక్షి:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిని పరుగులు పెట్టించాలనే సంకల్పంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పనుల జాతర కార్యక్రమంలో భాగంగా కామేపల్లి, గార్ల, బయ్యారం, ఇల్లందు,టేకులపల్లి మండలా లోని పలు గ్రామ పంచాయితీలలో నిర్మాణ పూర్తి అయిన పంచాయితి భవనాలను ప్రారంభోత్సవం చేసి,నూతన అంగనవాడీ లకు శంకుస్థాపన చేసి,పశుల షెడ్లకు శంకుస్థాపన,ప్రారంభోత్సవం చేసిన ఇల్లందు నియోజకవర్గం శాసన సభ్యులు శ్రీ కోరం కనకయ్య వారి వెంట పాల్గొన్న ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు వారితో పాటు నాయకులు మేకల మల్లిబాబు,వడ్లముడి దుర్గా ప్రసాద్, మూల మధుకర్ రెడి,లక్కినేని సురేందర్, మండల రాము, ధనియాకుల హనుమంతరావు, పుచ్చకాయల వీరభద్రం, మాళోత్ మంగిలాల్,మండల పార్టీ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, ధనియాకుల రామారావు,పులి సైదులు,మార్కెట్ కమిటి డైరెక్టర్లు మాళోత్ బావు సింగ్,భుక్యా అశోక్,మాజీ జెడ్పిటిసి జాన్సి,దమ్మాలపాటి సత్యనారయణ,ఏపూరి మహేందర్,రాంరెడ్డి జగన్నాథ రెడ్డి,పత్తే మధు,మాళోత్ వెంకట లాల్, సనప సోమేష్,కారం భాస్కర్, జం పన్న, సర్దార్, ఈది గణేష్, రెడ్యా నాయక్, మాడుగుల సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, పూనెం సురేందర్, బండి ఆనంద్, దండు గుల శివ, తాటి భిక్షం, మూతి క్రిష్ణ, జోగా శ్రీకాంత్, చెన్నూరి క్రిష్ణ,చీమల నాగరత్నం, కల్తీ పద్మ, మో కాళ్ళ వెంక టమ్మ, పాయం స్వాతీ, నాగార్జు న్, భుక్యా శంకర్,బొల్లి రామారావు, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్రంపోడు మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా కమతం జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలు

**గుర్రంపోడు:ఆగష్టు 22(జనంసాక్షి)**
నాగార్జునసాగర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కమతం జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం గుర్రంపోడు మండల కేంద్రంలో గుర్రంపోడు మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రెస్ క్లబ్ సభ్యులు జగదీశ్ రెడ్డిని శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుర్రంపోడు మండల ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు రావుల వెంకటనారాయణ గౌడ్, అధ్యక్షులు ఎడవల్లి రమేష్, ప్రధాన కార్యదర్శి కొత్త నాగరాజు, కోశాధికారి బోయపల్లి సైదులు గౌడ్,ప్రచార కార్యదర్శి వద్దిరెడ్డి శివారెడ్డి,కార్యవర్గ సభ్యులు ఐతరాజు నాగరాజు,ముష్టిపల్లి లింగస్వామి,పోలేపల్లి శేఖర్, దాము యాలాద్రి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఉపాధి కల్పించడం ద్వారా పల్లెల్లో ప్రగతి

మేరకు గ్రామస్థాయిలో మౌలిక సదుపాయాల కల్పనకు గాను జాతర కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ప్రారంభించినట్లు చెప్పారు. ముఖ్యంగా గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు, వాళ్లకు ప్రాధాన్యతనిస్తూ వ్యక్తిగత సోక్ పిట్లు,ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, పశు వుల పాకలు, ఉద్యాన మొక్కల పెంపకం వంటి పనులను చేపట్టడమే కాకుండా, గతంలో చేపట్టిన పనులను ప్రారంభం చేయడం జరుగుతుందని తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద గ్రామాలలో మౌలిక సదుపాయాలైన గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం, అంగన్వాడీలు, శానిటేషన్, వ్యక్తిగత సోక్ పిట్లు, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ వంటి మౌలిక సదుపాయాలను కల్పించడం ద్వారా ప్రజల జీవనోపాదుల మెరుగునకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ పనులన్నిటిని గ్రామాలలో పండుగ వాతావరణంలో ప్రారంభించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాలలో అధికారులు మంజూరైన పనులకు గ్రౌండింగ్ చేయించడం జరుగుతున్నదని, ఈ అంశాలపై ఇది వరకే వీరందరికీ శిక్షణ ఇచ్చినట్లు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ వెంట డిఆర్డిఓ పిడి వివి అప్పారావు, డివిజనల్ పంచాయతీ అధికారి నారాయణరెడ్డి, తహసిల్దార్ ప్రకాష్ రావు, ఎంపీడీవో సంతోష్ కుమార్,ఉపాధి హామీ ఏపీవోలు, టెక్నికల్ అసిస్టెంట్లు, తదితరులున్నారు.

## తెలంగాణ రాష్ట్ర పనుల జాతర కార్యక్రమంలో పాల్గొన్న ఎం ఎల్ ఏ డాక్టర్ మట్టా రాగమయి

**పెనుబల్లి, ఆగస్ట్ (జనంసాక్షి)**
పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామం లో శుక్రవారం సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తెలంగాణ రాష్ట్ర పనులు జాతర కార్యక్రమం లో పాల్గొన్నారు, ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పనుల జాతర కార్యక్రమంలో భాగంగా పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామం లో నూతన విద్యుత్ సబ్ స్టేషన్ ను ప్రారంభించారు, అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మ ట్టా దయానంద్, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ, వైస్ చైర్మన్ రాజ బోయిన కోటేశ్వరరావు,విద్యుత్ శాఖ, ప్రభుత్వ అన్ని శాఖ అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, ,యూత్ కాంగ్రెస్ సత్తుపల్లి నియోజకవర్గం అధ్యక్షులు పసుమర్తి విశ్వనాద్, జిల్లా అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వర రావు, సీనియర్ నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరరావు,కీసర శ్రీనివాస్ రెడ్డి,సోమరాజు సీతారామారావు, చీకటి రామారావు, చిన్న స్వామి, బుక్కా కృష్ణ వేణి, గూడూరు మాధవ రెడ్డి, దొంతు మాధవ, మిట్టపల్లి కిరణ్ కుమార్,పిల్లి నవజీవన్, కిషోర్ పోతురాజు,వెంకట్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.





## అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ పాలన

బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు మంద నాగరాజు, ఎడమ కంటి పిచ్చిరెడ్డి, నాయకులు బాదం రమేష్ రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు చల్లా వెంకటనారాయణ, యువజన నాయకులు భజన ప్రసాద్, కైపు శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ యువజన అధ్యక్షులు నిమ్మల హరీష్ , నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దుబుకు రాము, సా రెడ్డి అశోక్ రెడ్డి, బిజ్జం వెంకటేశ్వర్ రెడ్డి, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాటం వెంకట్రామిరెడ్డి, శనగ కిషోర్, చిప్పా రాజు, దాసరి సాంబ, గాదె వెంకటేశ్వర రెడ్డి, చిలంకూరి భాస్కరరావు, పాలెం లక్ష్మిరెడ్డి, దుగ్గెంపూడి సుశాంత్ రెడ్డి, చంచలపు శ్రీనివాసరావు, పూజారి సర్వేశ్వరరావు, సరోజ, తదితరులు పాల్గొన్నారు.



# చోరీకి పాల్పడిన వ్యక్తి అరెస్టు రిమాండ్.. నగదు స్వాధీనం

## కొండమల్లేపల్లి సిఐ నవీన్ కుమార్



**కొండమల్లేపల్లి, ఆగస్టు 22 (జనంసాక్షి):** రాత్రివేళల్లో ఇళ్లలో దొంగతనం చేసిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసి కోర్టులో రిమాండ్‌కు తరలించారు. దొంగను పట్టుకోవడానికి బాధితుడి ఫిర్యాదుపై పోలీసులు దర్యాప్తు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుండి దొంగిలించిన బంగారం, వెండి, నగదు, సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకుని జైలుకు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని కొర్రోని తండా గ్రామానికి చెందిన కేతావత్ బద్య తండ్రి దేవుల వయస్సు (52) అనే వ్యక్తిపై ఫిర్యాదురాలైన కొర్ర పట్టి భర్త దంజ కొర్రోని తండా ఈమె తన తండాలో కొత్తగా ఇల్లు నిర్మాణం చేపట్టింది. అందువల్ల పక్కన ఇల్లు కిరాయికి తీసుకొని అందులో తన సామాన్లు పెట్టింది. ఎప్పటి మాదిరిగా ఆగస్టు 18 నాడు రాత్రి 9 గంటలకు తన ఇంటికి తాళం పెట్టి కొత్త ఇంటి దగ్గరికి వెళ్లి పడుకున్నారు. తెల్లారి ఉదయం వచ్చి చూసేసరికి తన ఇంటి తలుపులు, బీరువా తెరిచి ఉంది. బీరువాలోపల ఉన్న సుమారు ఒక కేజీ వెండి ఆభరణాలు, ఒక లక్ష 50 వేల నగదును కనిపించలేదు రాత్రి సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. ఏఎస్పి మౌనిక, సిఐ నవీన్ కుమార్, ఎస్ఐ అజ్మీరా రమేష్, ఐడి పార్టీ సిబ్బందిల అధ్వర్యంలో చాకచక్యంగా వ్యవహరించి కేసులు ఛేదించి నేరస్థుడిని శుక్రవారం తన ఇంటిలో ఉండగా పట్టుకొని విచారించగా కొర్రోని తండాలో రాత్రి సమయంలో కొర్ర పట్టి భర్త దంజ ఇంటిలో దొంగతనం నేరం ఒప్పుకోవడం జరిగింది. అనంతరం దొంగిలించిన మొత్తం ఒక కేజీ వెండి ఆభరణాలు, ఒక లక్ష 30 వేల నగదు, ఒక సెల్ ఫోన్ ను స్వాధీనం పరచుకొని, ఆ వ్యక్తిని జైలుకు తరలించారు. ఈ కేసును 48 గంటల్లో త్వరతగతిన శ్రమించి చేధించి నటువంటి సిఐ నవీన్ కుమార్, ఎస్ఐ అజ్మీరా రమేష్, క్రైం సిబ్బంది వి. హేము నాయక్, జి.భాస్కర్ లను ఎస్పి శరత్ చంద్ర పవర్ అభినందించి నగదు రివార్డు అందజేశారు.



# పట్టణంలో దోమలు వృద్ధి చెందకుండా

## బ్లీచింగ్ పౌడర్, ఆయిల్ బాల్స్ పిచికారి

**హుజూర్ నగర్, ఆగస్టు 22 (జనంసాక్షి):** మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం ఈ మధ్య కాలంలో భారీ వర్షాలు కురవడంతో హుజూర్ నగర్ పట్టణంలో డెంగ్యూ ఫీవర్ ప్రబలకుండా స్థానిక 1 వ వార్డు దద్దనాల చెరువు, 8వ వార్డు, 9వ వార్డు గోవిందపురం నందు శుక్రవారం పురపాలక సంఘం, హెల్త్ డిపార్ట్ మెంట్ వారి సహకారంతో దోమలు ఎక్కువగా ప్రబలకుండా టెమోపాస్, బ్లీచింగ్ పౌడర్, ఆయిల్ బాల్స్ వంటి వాటిని పిచికారీ చేశారు. పట్టణంలోని 8వ వార్డు, 9వ వార్డులలో ఫీవర్ సర్వే నిర్వహించారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమములో పురపాలక సంఘ శానిటరీ ఇన్స్ పెక్టర్ ఎం. అశోక్, హెల్త్ డిపార్ట్మెంట్ ఇందిరాల రామకృష్ణ, ఆశ కార్యకర్తలు, పురపాలక సంఘ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.



# హుజూర్ నగర్ సిఐ చరమంద రాజును అభినందించిన జిల్లా ఎస్పీ నరసింహ

**హుజూర్ నగర్, ఆగస్టు 22 (జనంసాక్షి):** హుజూర్ నగర్ సీఐ చరమంద రాజును, సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నరసింహ శుక్రవారం అభినందించి క్యాష్ రివార్డు అందజేశారు. హుజూర్ నగర్ నియోజకవర్గంలోని మఠంపల్లి మండలానికి చెందిన మర్డర్ కేసు కు చెందిన వ్యక్తి పెరల్ పై బయటికి వచ్చిన వ్యక్తి గత ఆరు సంవత్సరాలుగా తప్పించుకుంటు తిరుగుతున్న వ్యక్తిని, సీఐ చరమంద రాజు పట్టుకొని కోర్టు ఎదుట ప్రవేశపెట్టి రిమాండ్ కు తరలించారు. సూర్యాపేట ఎస్పీ నరసింహ, సిఐ చరమంద రాజు ని అభినందించి రివార్డును అందజేశారు.

# శాంతియుతంగా గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి



**గుర్రంపోడు ఆగస్టు 22 (జనంసాక్షి)** గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని, మండపాల ఏర్పాటుకు నిర్వాహకులు ముందస్తుగా అనుమతి తీసుకోవాలని ఎస్సై పసుపులేటి మధు అన్నారు. శుక్రవారం పోలీస్ స్టేషన్లో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసిన ఆయన మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలు ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని, మత విద్వేషాలు రెచ్చగొట్టే పుకార్లు సృష్టించినా, అసత్య ప్రచారాలు, సందేశాలు పంపినా సోషల్ మీడియా పై ప్రత్యేకంగా నిఘా ఉంటుందన్నారు. శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎవరిని ఉపేక్షించమని హెచ్చరించారు. భక్తిశ్రద్ధలతో ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా హిందూ ముస్లిం భాయి భాయి అన్నట్టు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. గణేష్ మండపాలలో తొమ్మిది రోజులపాటు విద్యుత్ సరఫరా కోసం సంబంధిత శాఖ ద్వారా అనుమతులు తీసుకుని విద్యుత్ అధికారుల సూచనలు పాటిస్తూ అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం..

**కనగల్, ఆగస్టు 22 (జనం సాక్షి)** కౌండిన్య అసోసియేషన్ నార్త్ ఆఫ్ అమెరికా ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని పర్వతగిరి గ్రామానికి చెందిన గీతా కార్మికుడు చెనగోని బిక్షం వృత్తిలో భాగంగా తాటి చెట్టు పై నుంచి జారి కింద పడిపోయి ఇటీవలమృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని శుక్రవారం ట్రస్టు ప్రతినిధులు పరామర్శించి 20వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు బల్గూరి వెంకన్న గౌడ్, నాది గణేష్, రామచంద్రం, గ్రామస్తులు ఆరె కంటి పెద్దలు, చనగోని యాదగిరి, బొమ్మగాని వెంకన్న గౌడ్, రాములు గౌడ్, అశోక్ గౌడ్, నాగరాజుగౌడ్ నకిరేకంటి వెంకన్న గౌడ్, వినయ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ కార్మికులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కల్పించాలి

## ✧ వ్యవసాయ కార్మిక యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్



**హుజూర్ నగర్ రూరల్, ఆగస్టు 22 (జనంసాక్షి):** భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఎప్పుడు ఇస్తారో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సమాధానం చెప్పాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని అమరవరం గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మికుల ఆధ్వర్యంలో ఉపాధి కూలీల సమస్యలు అడిగి తెలుసుకొని ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే భూమిలేని పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి12000 వేల ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న నేటికీ ఇచ్చిన హామీని అమలు చేసిన పాపాన పోలేదన్నారు. అలాగే ఒంటరి మహిళలకు కూడా రూ.2500 రూపాయలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం స్థానిక ఎన్నికలలోపే ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ భూములన్నింటినీ పేద వ్యవసాయ కార్మిక కుటుంబాలకు పంచి ఇవ్వాలన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో రాజకీయ జోక్యాన్ని నివారించాలన్నారు. ఇంటి స్థలం లేనివారికి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు కట్టి ఇవ్వాలని అన్నారు. దళిత, గిరిజన పేదలకు ఇంటి నిర్మాణానికి ఏడు లక్షలు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో లక్షలాదిగా ఉన్న వృద్ధులు, వితంతులు, వికలాంగులు, ఒంటరి మహిళలు కొత్త పింఛన్లు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం తక్షణమే కొత్త పింఛన్లు మంజూరు చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ పని నిధులు విడుదల చేయాలన్నారు. ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధికి నిధులు పెంచకుండా రెండున్నర లక్షలు ఉపాధి అవసరం ఉండగా బడ్జెట్ 86000 కేటాయించి ఉపాధిని నిర్వీర్యం చేసే చర్యలు చేపడుతుందని ఆయన అన్నారు పని ప్రదేశాలలో కూలీలకు నీడకు టెంటు, కూలీలకు నీడకు త్రాగడానికి మంచినీరు మెడికల్ కిట్టు చిన్నపిల్లల సంరక్షణకు ఆయాను ఉంచటం వంటి సౌకర్యాలు కల్పించాలి. ఇలాంటి సౌకర్యాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని అన్నారు. ప్రభుత్వం పని చూపకపోతే చట్ట ప్రకారం నిరుద్యోగ భృతి ఇవ్వాలన్నారు.పనిచేసిన కూలీలకు వారం వారం డబ్బులు చెల్లించాలని కోరారు. మేట్ల వ్యవస్థను పునరుద్ధించాలని అన్నారు.కేరళ వామపక్ష ప్రభుత్వం మాదిరిగా పట్టణ ప్రాంత ప్రజలకు ఉపాధి పని వర్తింపజేయాలని పని దినాలు 200 రోజులకు పెంచాలని రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని అలాగే ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతనాలు పెంచి నెలవారీగా వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక యూనియన్ మండల నాయకులు షేక్ సైదా, వ్యవసాయ కూలీలు తేనెలింగమ్మ, పోసనబోయిన.భద్రమ్మ, గోవిందమ్మ, కనకదుర్గ, వీర కుమారి, ఉపేంద్ర, వీరమ్మ, అంజమ్మ, వెంకటరమణ, వెంకమ్మ, సోమ వెంకటరమణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి సహకారంతో బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకతను పెంచాలి : జి ఎం

- కోట్ల ఖరీదైన యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించాలి
- ఉద్యోగులు 8 గంటలు పనిచేస్తే ఉత్పత్తి పెరుగుతోంది
- బొగ్గు ఉత్పత్తి తో పాటు ఇతర రంగాల్లో అభివృద్ధి




**మణుగూరు, ఆగస్టు 22 (జనంసాక్షి):** ఒకే కుటుంబం ఒకే లక్ష్యం ఒకే గమ్యం తో పని చేస్తే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని సింగరేణి ప్రధాన అధికారి దుర్గం రామచందర్ పేర్కొన్నారు. శుక్రవారం జిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.... యంత్రాల పని గంటలు పెంచడం వల్ల బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత పెరుగుతోందని అన్నారు. భూగర్భ గనుల ద్వారా అనుకున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోలేని ఉపరితల గనులు వెలికితీత వల్ల అత్యధిక శాతం బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోవచ్చు అన్నారు. రోజుకు 18 గంటలు పనిచేయాల్సిన యంత్రాలు కేవలం ఆరు ఏడు గంటలు పనిచేయడం వల్ల ఉత్పత్తి తగ్గి బొగ్గు సరఫరా చేయలేకపోతోంది. సింగరేణి కార్మికుల సహకారం యంత్రాల వినియోగం ద్వారా ఉత్పత్తి పెంచి వంద శాతం లక్ష్యాన్ని చేరుకోవచ్చు అన్నారు. తద్వారా సింగరేణి లాభాల బాటలో పయనిస్తోంది. సింగరేణి సంస్థతోపాటు అందులో పని చేసే ఉద్యోగులు పరిసర ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు.

**ఇతర రంగాల్లో అభివృద్ధి:**
సింగరేణి అభివృద్ధి చెందటం వల్ల బొగ్గు ఉత్పత్తి తో పాటు ఇతర రంగాల్లో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయటం, మేడిపల్లిలో 500 మెగావాట్స్ పంపుడ్ స్టోరేజ్ ప్లాంట్ ఏర్పాటు, బొగ్గు నుండి అమోనియం నైట్రేట్ ఉత్పత్తి, కార్బన్ డయాక్సైడ్ నుండి మిథనాలు ఉత్పత్తి, రామగుండంలో గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్, 500 మెగావాట్ల పవన్ విద్యుత్ ఉత్పత్తి, మణుగూరులో జియోధర్మల్ ప్లాంట్ ఏర్పాటు, విదేశాల్లో గనుల కోసం అన్వేషణ, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టం, మెటల్ నాన్ మెటల్ మరియు క్రిటికల్ మినరల్స్ ప్లాంట్ ఏర్పాటుచేసి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించనుంది.

**అందరి సహకారం:**
ప్రతి ఒక్క ఉద్యోగి తన బాధ్యతగా విధులు నిర్వర్తించగలిగితే అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చు. ప్రతి ఉద్యోగి విధులకు సక్రమంగా హాజరై ఎనిమిది గంటలు రక్షణతో కూడుకున్న పని చేయాలి.మార్కెట్లో పోటీని తట్టుకొని వినియోగదారులకు నాణ్యమైన బొగ్గు ను సరఫరా చేయాలి.కోట్ల ఖరీదైన యంత్రాలను ఎక్కువ పని గంటలు ఉపయోగించడం వల్ల అధిక ఉత్పత్తి సాధించవచ్చు.2025- 26 సంవత్సరంలో నిర్దేశించిన 720 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని అందరి సహకారంతో సాధించాలి.ప్రతి ఉద్యోగి పట్టుదలతో క్రమశిక్షణతో పని చేయగలిగితే ఎన్నో సేవా, సంక్షేమ కార్యక్రమాల్ని చేయటానికి అవకాశం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం శ్రీనివాసచారి, పీకే ఓసి టు ప్రాజెక్ట్ అధికారి లక్ష్మీపతి గౌడ్, డీజీఎం పర్సనల్ ఎస్ రమేష్, డీజిఎం సివిల్ శివకుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గణపతి ఉత్సవ కమిటీలకు ముఖ్య సూచనలు

### బోనకల్ ఎస్సై పొదిలి వెంకన్న



**బోనకల్ ,ఆగస్టు 22 (జనంసాక్షి):** రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని బోనకల్ ఎస్ఐ పొదిలి వెంకన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనకల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆయా ప్రాంతాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసుకుని ఉత్సవాలు నిర్వహించదలచిన వారు ముందస్తుగా కమిటీని ఏర్పాటు చేసుకోవాలి. ఆ కమిటీ వారిదే పూర్తి బాధ్యత అని గుర్తించాలి.కమిటీ సభ్యులు వివరాలు, ఫోన్ నంబర్లు పోలీస్ స్టేషన్ నందు తప్పనిసరిగా ఇవ్వాలి. పబ్లిక్ ప్రదేశాలలో విగ్రహాలు ఏర్పాటు చేయువారు సంబంధిత పంచాయితీ వారి అనుమతి తీసుకోవాలి. సొంత స్థలాలలో గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసేవాళ్లు అట్టి స్థలానికి సంబంధించిన యజమాని అనుమతి తప్పనిసరిగా పొందవలెను. ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.ఊరేగింపు సమయంలో నిమజ్జనం చేయడానికి వెళ్ళు సమయంలో మద్యం వంటివి సేవించకుండా శాంతిభద్రతల కి భంగం కలిగించడం వంటివి చేయరాదు. అటువంటివారిని గుర్తించి వారిపై తగు చర్యలు తీసుకొనబడును.ఊరేగింపు తేదీ , ఊరేగింపులో పెట్టదలిచిన కార్యక్రమాలు వివరాలు ముందుగానే పోలీస్ వారికి తెలియజేసి ఊరేగింపులో ఉపయోగించే వాహనాలు డ్రైవర్ల రికార్డులు ఆధార్ కాపీలు పోలీసు వారికి ఇవ్వాలని తెలిపారు.

## ఖానాపురంలో ఉపాధి హామీ పనుల జాతర



కోదాడ,ఆగస్టు 22( జనం సాక్షి): ఖానాపురం గ్రామంలో శుక్రవారం ఉపాధి హామీ పనుల జాతర కార్యక్రమాన్ని నిర్వహించారు. పనుల జాతర సందర్భంగా గ్రామసభ నిర్వహించి గ్రామంలో ఉత్తమ పనితీరును కనపరిచిన గ్రామపంచాయతీ సిబ్బంది కంటు సురేష్ ను సన్మానించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా లబ్ధిదారులు గరిడేపల్లి సుగుణ నిర్మించుకున్న పశువుల కొట్టాన్ని ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి జి రత్న రిత్విక్, పంచాయతీ కార్యదర్శి అక్షయ్ తేజ,టెక్నికల్ అసిస్టెంట్ శ్రీలక్ష్మి , మాజీ ఎంపీటీసీ గింజుపల్లి రమేష్ , కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కనకాల వీరయ్య , కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ కోటేశ్వరావు ,గ్రామ పెద్దలు గాదె వెంకన్న, జెర్రిపోతుల నాగేశ్వరరావు, ఏఎన్ఎం పద్మావతి, అంగన్వాడి టీచర్ దేవేంద్రమ్మ, ఆశ వర్కర్ల గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## అన్ని దానాలలో అన్నదానం మిన్న!

**కోదాడ, ఆగస్టు 22( జనం సాక్షి):** అన్ని దానాలలో కన్నా అన్నదానం మిన్నా అని కేఎల్ఎన్ యువసేన సభ్యులు అంటున్నారు. ఆయన జన్మదిన సందర్భంగా అనాధాశ్రమం లో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో యువసేన సభ్యులు శనగల రాధాకృష్ణ అనాధాశ్రమంలో అనాధ పిల్లలకు అన్నదాన కార్యక్రమం చేశారు. గతంలో కూడా కేఎల్ఎన్ యువసేన మిత్ర మండల ద్వారా ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కేఎల్ఎన్ ప్రసాద్ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ,మంచి భవిష్యత్తు కలవాలని వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కేఎల్ఎన్ యువసేన సభ్యులు పుట్టా వెంకటేష్ ,బాలె బోయిన శ్రీనివాస్, తంగళ్ళపల్లి లక్ష్మణ్, షేక్ జానీ పాషా, పొడుగాటి, శివ, కావేటి రవి ,మనోజ్ , మౌలానా శేషు. తదితరులు పాల్గొన్నారు.



## గణనాథుడి విగ్రహ ప్రతిష్టకు ఏర్పాట్లు పూర్తి

భద్రాద్రి కొత్తగూడెం **ఆగస్టు 2 2, (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం లో పాత పేరాయి గూడెం అరుంధతి గణేష్ యూత్ ఆధ్వర్యంలో వినాయకుడి విగ్రహ ప్రతిష్టకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినారు. వినాయక చవితి పండగనూ గణేష చతుర్ధి అని కూడా పిలుస్తారు అనిదేశవ్యాప్తంగా వినాయక చవితి పండుగను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు. అని దృక్ పంచాంగం ప్రకారం ఈ సంవత్సరం గణేష్ చతుర్థిని బుధవారం, 27 ఆగస్టు 2025న జరుపుకుంటారు అని ఈ పండుగ 10 రోజుల పాటు కొనసాగుతుంది. ఆగస్టు 30వ తారీఖున ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న సమరాదన జరుగుతుందని అదే రోజు సాయంత్రం ఆరు గంటలకు లడ్డు వేలం పాట జరుగుతుందని ఆలయ కమిటీ తెలియజేసినారు. సెప్టెంబర్ 1, 2025న వినాయక నిమజ్జనం నిర్వహించ నున్నారు. అ రోజు భక్తులందరూ పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని ఆలయ కమిటీ తెలియజేసినారు.

# కోదాడకు రీజినల్ సెంటర్ మంజూరుకు కృషి

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బి ధర్మానాయక్



**కోదాడ, ఆగస్టు 22 (జనం సాక్షి):** కోదాడ కేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అనుబంధంగా ఉన్న బిఆర్ అంబేద్కర్ స్టడీ సెంటర్ కు రీజినల్ స్టడీ సెంటర్ ను మంజూరు చేసేందుకు కృషి చేస్తానని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బానోతు ధర్మానాయక్ అన్నారు. శుక్రవారం కోదాడ కేఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు అనుబంధంగా ఉన్న బిఆర్ అంబేద్కర్ ఓపెన్ ఎస్టీ స్టడీ సెంటర్ ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీజినల్ సెంటర్ ఏర్పాటు వల్ల దూర విద్యలో చదివే సైన్స్ విద్యార్థు లకు ప్రాక్టికల్ తరగతుల కోసం నల్లగొండకు రాకుండా ఇక్కడే ప్రాక్టికల్ నిర్వహించే అవకాశం ఉంటుందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ దూరవిద్య ద్వారా చదువు మధ్య లో మానేసిన వారు తిరిగి చదువులు కొనసాగించి ఉన్నత విద్య పూర్తిచేసే అవకాశం ఉందన్నారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో కోయ, చెంచు వికలాంగులు, ట్రాన్స్ జెండర్లకు ఎలాంటి కోర్సు ఫీజు చెల్లించ కుండా ఉన్నత విద్య చదువు కునే అవకాశం కల్పిస్తున్నామ న్నారు. కమిషనర్ దేవసేన, యూనివర్సిటీ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ గంటా చక్రపాణి ఆదేశాల మేరకు ప్రతి స్టడీ సెంటర్లో 500 మంది విద్యార్థులు చేరేలా ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తు న్నామన్నారు. రెగ్యులర్ విద్యా ర్థుల మాదిరిగా దూరవిద్య విద్యార్థులకు కూడా త్వరలో స్కాలర్షిప్ లు మంజూరు చేసేం దుకు ప్రభుత్వం అనుకూలంగా ఉందని త్వరలోనే విద్యార్థులకు ఆ సౌకర్యం కల్పిస్తామన్నారు. ప్రిన్సిపాల్, కోఆర్డినేటర్, స్టడీ సెంటర్ కౌన్సిలర్లు అడ్మిషన్లు పెంచేందుకు ప్రత్యేక దృష్టి పెట్టి కృషి చేయాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరం అడ్మి షన్లకు ఈనెల 30 చివరి తేదీ అని తెలిపారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హదసరాణి, జర్నలిజం ప్రొఫెసర్ యాదగిరి గౌడ్, వైస్ ప్రిన్సిపల్ చందా అప్పారావు, కోఆర్డినేటర్ జి సైదులు, బి సైదిరెడ్డి, అధ్యాపకులు శ్రీలత, ఫ్రాన్సిస్, ఎస్ఎం రఫీ, కే సైదులు, టి రాజు, సైదమ్మ, ఆకుల రాజు, జాక్టో సురేష్ నాయక్ తదితర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# కరకట్ట నిర్మించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే

❑ ప్రధానమంత్రికి లేఖ వ్రాసిన డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి



**బూర్గంపహాడ్ ఆగష్టు 22 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలవరం జాతీయ ప్రాజెక్టు కాబట్టి భద్రాచలం వైపు ఉన్న కరకట్ట మాదిరిగానే బూర్గంపహాడ్, అశ్వాపురం మండలాల వైపు కూడా కరకట్ట నిర్మించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే అని భద్రాద్రి ప్రాంత పరిరక్షణ సమితి అధ్యక్షులు డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి అన్నారు. పూర్తి కేంద్ర ప్రభుత్వ నిధులతో యుద్ధప్రాతిపదికన కరకట్ట నిర్మించాలని ప్రధానమంత్రి కి ఆయన లేఖ వ్రాశారు. 1986 గోదావరి వరదల్లో భద్రాచలం వద్ద 75 అడుగుల గరిష్ట నీటిమట్టం నమోదై, భద్రాచలం పట్టణానికి ఇరువైపులా వరద ముంపుకు గురై వేలాది కుటుంబాల ఇండ్లు పొలాలు వరద ముంపుకి గురై అపార నష్టం జరిగిందని, జాతీయ ప్రాజెక్టు అయిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే భద్రాచలం వద్ద కనిష్ఠ నీటిమట్టం 365 రోజులూ 40 అడుగులు ఉంటుందని, గరిష్టంగా 80/90 అడుగులకు చేరవచ్చని, ప్రస్తుత వరదలను బట్టి తెలుస్తోందని డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం వరదల వల్ల ప్రజలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బూర్గంపహాడ్, అశ్వాపురం మండలాల వైపు కూడా కేంద్ర ప్రభుత్వమే పూర్తి కేంద్ర ప్రభుత్వ నిధులతో యుద్ధప్రాతిపదికన కరకట్ట నిర్మించి మండల ప్రజల ఇండ్లను, రైతులను, రైతుల పొలాలను గోదావరి వరదల ముంపు బారి నుండి కాపాడాలని, బూర్గంపహాడ్, అశ్వాపురం మండలాలలో ముంపుకు గురవుతున్న పొలాలకు ఆర్ఓఆర్ చట్టాన్ని కూడా అమలు పరచాలని డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి వ్రాసిన లేఖలో విజ్ఞప్తి చేశారు. తన లేఖపై కేంద్రం సానుకూలంగా స్పందిస్తుందని శ్రీరామచంద్రుని పాదాల చెంత నివశిస్తూ ఇబ్బందులు పడుతున్న భద్రాద్రి ప్రాంత ప్రజలను, వేలాది మందికి ఉపాధి కల్పిస్తూ ఉన్న ఐటీసీ పేపర్ కర్మాగారాన్ని, భారజల విద్యుత్ ప్రాజెక్టు లను గోదావరి వరద ముంపునకు గురికాకుండా కేంద్ర ప్రభుత్వ పెద్దలు కాపాడుతారని భద్రాద్రి ప్రాంత పరిరక్షణ సమితి అధ్యక్షులు డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి తన లేఖలో ప్రధానికి విజ్ఞప్తి చేశారు.

# గచ్చుబావి దగ్గర జాతీయ రహదారి తవ్వి బస్వాపురం ప్రాజెక్టు నీళ్లను రైతాంగానికి అందించాలి

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ డిమాండ్**





**భువనగిరి, ఆగస్టు 22 (జనంసాక్షి)**
రాయగిరి పరిధిలోని గచ్చుబాయి దగ్గర జాతీయ రహదారి రోడ్డును కటింగ్ చేసి బస్వాపురం ప్రాజెక్టు నుండి నీళ్లు రావడానికి తీసిన కాల్వను పూర్తిచేసి భువనగిరి మండల పరిధిలోని గ్రామాల చెరువులు నింపి రైతాంగానికి సాగునీరు అందించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

సిపిఎం భువనగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో బస్వాపురం ప్రాజెక్టు కాలువ నీళ్లు పోవడానికి గచ్చుబావి దగ్గర జాతీయ రహదారి రోడ్డు కటింగ్ చేసి బ్రిడ్జి నిర్మాణం చేస్తున్న ప్రాంతాన్ని సిపిఎం నాయకత్వం, రైతులతో కలిసి పరిశీలన చేసి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ ప్రాజెక్టు నుండి భువనగిరి మండలంతోపాటు వలిగొండ, రామన్నపేట, చౌటుప్పల్, నారాయణపురం మండలాల్లోని రైతాంగానికి సాగునీరు అందించడానికి ప్రధాన కాలువ పూర్తి అయి రెండు, మూడు సంవత్సరాలు గడుస్తున్న భువనగిరి ప్రధాన జాతీయ రహదారి రోడ్డు కటింగ్ చేసి బ్రిడ్జి నిర్మాణం చేసి కాలువ నుండి కింది భాగం నీళ్లు పోవడానికి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నర్సింహ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రోడ్ కటింగ్ పనులు రెండు సంవత్సరాల నుండి ఎందుకు పూర్తి కావడం లేదని మూడు నెలల్లో పూర్తి చేస్తామన్న స్థానిక శాసనసభ్యులు హామీ ఎందుకు అమలు కావడం లేదని అన్నారు. జిల్లా అధికారులు, కాంట్రాక్టర్ ఎందుకు స్పందించి త్వరితగతిన పూర్తి చేయడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా త్వరితగతిన పనులు పూర్తి చేసి పెంచికల్ పహాడ్, రామకృష్ణాపురం, బాలంపల్లి, రామచంద్రపురం, చందుపట్ల, వీరవెల్లి, గౌస్ నగర్ గ్రామాలకు సంబంధించిన చెరువులు నింపి రైతాంగానికి సాగునీరు అందించాలని సూచించారు. నీరు వస్తే భూమి సాగులోకి వచ్చి రైతులతో పాటు వ్యవసాయ కూలీలకు, వృత్తిదారులకు పనులు దొరుకుతాయని దాని ద్వారా తమ కుటుంబాలను పోషించుకుంటారని తెలిపారు. ఇప్పటికైనా పనులను వెంటనే పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య , మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్ , మండల కమిటీ సభ్యులు సిలివెరు ఎల్లయ్య , పెంచిలపహడ్ శాఖ కార్యదర్శి సుబ్బురు పోషయ్య , సిపిఎం నాయకులు , రైతులు కొండ మహేష్ , డోప్ప యాదగిరి, డోప్ప రాములు, కోట సోమయ్య, బీమర ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగవైభవంగ ముత్యాలమ్మ దేవతకు శ్రావణమాస బోనాల సమర్పణ



మునుగోడు ఆగస్టు22 (జనం సాక్షి): మునుగోడు మండల కేంద్రం గురువారం రోజున అంగరంగ వైభవంగా పలు వార్డులలోని ఊరు గ్రామదేవత ముత్యాల మ్మకు వేప కొమ్మలు,పసుపు కుంకుమలతో పూజించి అఖండ జ్యోతిని వెలిగించి న పటవలతో మహిళలు శిరస్సుపైన ధరించి, శివసత్తుల సిగాలతో దద్దరిల్లిన బోనాల పండుగ. ముత్యాలమ్మ దేవతకు శ్రావణమాస బోనాలు డబ్బు సప్పులతో మంగళ వాయి ద్యాల నడుమ మహిళలు నిష్టతో అమ్మవారికి వండిన నైవేద్య బోనాలను సమర్పించినారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువతి, యువకులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ముత్యాలమ్మ దేవతకు మొక్కులు తీర్చుకున్నారు.



# ఘనంగా సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి

**బూర్గంపహాడ్ ఆగస్టు 22 (జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక సిపిఎం పార్టీ కార్యాలయంలో సిపిఎం పార్టీ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతిని సిపిఎం మండల పార్టీ ఘనంగా నిర్వహించారు. ఏ సందర్భంగా వారి చిత్రపటానికి మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం పాపినేని సరోజన అధ్యక్షతన నిర్వహించారు. పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సిపిఎం పార్టీ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సిపిఎం దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం ప్రతిఘటించిన మహా గొప్ప మేధావి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కనకం వెంకటేశ్వర్లు, మహిళా సంఘం నాయకురాలు కౌవులూరి నాగమణి, మద్యబోయిన వెంకన్న, నర్సారావు, సర్వేశ్వరావు, శ్రీకాంత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ మందులు ఎక్కడ ఇస్తే చట్టపరంగా చర్యలు

**పెర్టిలేజర్ షాపులను తనిఖీ చేసిన ఎస్ఐ రామారావు**






**వైరా ఆగష్టు 23న (జనంసాక్షి):**
వైరా ఎస్సై పి రామారావు వైరా మండలంలో పలు పెర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై పి రామారావు పెర్టిలేజర్ షాపు లో నిర్వాహకులతో మాట్లాడుతూ నకిలీ మందులు అమ్మవద్దని, రైతులు మందులు తీసుకునేటప్పుడు తప్పనిసరిగా వారికి బిల్ ఇవ్వాలని అన్నారు . యూరియా కొరతను సృష్టించి ప్రజలను ఇబ్బంది పెట్టావద్దు ఆని అన్నారు . ఎరువులు కొనేటప్పుడు రైతులకు ఒకదానికొకటి లింక్ పెట్టి అమ్మ వద్దు అని అలా అమ్మితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు .రైతుల పట్ల మర్యాదతో ఉండి వారికి మందులు తిసుకోన్న తర్వాత తప్పనిసరిగా బిల్లివ్వాలని ఆదేశించారు .నాసిరకం కంపెనీ మందులను మార్కెట్లోకి తీసుకొచ్చి ఎవరైనా వ్యక్తులు అమ్మితే వారిపై చట్టపరంగా చర్యలు తప్పవు ఆని హెచ్చరించారు. రైతులు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు చేపడుతుందని ఉన్నారు. ప్రతిరోజు స్టాక్ బోర్డు మీద వివరాలు నమోదు చేయాలని ఆయన సూచించారు.

# అక్రమంగా తరలిస్తున్న గోవుల పట్టివేత

**వైరా ఆగష్టు 23న (జనంసాక్షి) :**
ఖమ్మం జిల్లా వైరా పోలీస్ స్టేషన్ సమీపంలో పోలీస్ చెక్ పోస్ట్ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీలు చేస్తుండగా హనుమాన్ జంక్షన్ నుంచి ఖమ్మం కు మినీ వ్యాన్ లో అక్రమంగా తరలిస్తున్న 8 గోవులను ఎస్సై లు P. రామారావు,పవన్ కుమార్ లు పట్టుకున్నారు వ్యాన్ లో అక్రమంగా తరలిస్తున్న గోవులను స్వాధీనం చేసుకొని వ్యాన్ డ్రైవర్ పై కేసు నమోదు చేసారు పట్టుకున్న గోవులను టేకులపల్లి గోశాలకు పోలీసులు తరలించారు ఈ సందర్భంగా ఎస్సై రామారావు మాట్లాడుతూ అనుమతులు లేకుండా గోవులను తరలిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు స్థానికుల సమాచారం మేరకు గోవులు తరలిస్తున్న వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.



# పల్లెల్లో ఘనంగా పనుల జాతర ప్రారంభించిన పాయం వెంకటేశ్వర్లు

❏ గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కల్పించడం ❏ గ్రామ ప్రజల భాగస్వామ్యం తో అభివృద్ధి పనులు









**మణుగూరు, ఆగస్టు 22 (జనంసాక్షి):**
పనుల జాతర లో భాగంగా ప్రతి పల్లె అభివృద్ధి తోపాటు ఆర్థికంగా ముందుండాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మణుగూరు మండలం లోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మణుగూరు మండలంలో మొదటగా, దమ్మకపేట గ్రామపంచాయతీ పరిధిలో పౌల్ట్రీ షెడ్ నిర్మాణం కోసం భూమి పూజ అదేవిధంగా, తోగూడెం గ్రామపంచాయతీ పరిధిలో కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ కు భూమి పూజ కార్యక్రమాన్నిఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జిల్లా కలెక్టర్ జితేష్. వి పాటిల్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గ్రామాలలో రెండో విడత పనుల జాతర ప్రారంభమైంది. గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న నిరుపేద కూలి కుటుంబాలలో జీవనోపాదులను మెరుగుపరచడానికి ఈ ఆర్థిక సంవత్సరంలో కనీసం వంద రోజుల కూలి పని కల్పించడానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగ పడుతుంది. గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధికి ప్రజలను అంకితభావంతో భాగస్వామ్యం చేసి గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చేయాలన్నారు. దీంతోపాటు గ్రామపంచాయతీ భవనాలు అంగన్వాడి భవనాలు స్వచ్ఛభారత్ ద్వారా నిర్మించే ప్లాస్టిక్ వేస్ట్ యూనిట్ సగ్రిగేషన్ షెడ్ కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ గ్రామీణ రహదారులు సిసి రోడ్లు ఇందిరా మహిళా శక్తి ఉపాధి భరోసా పశువుల కొట్టాల నిర్మాణం కోళ్ల షెడ్స్ నిర్మాణం అజోల పిట్టల నిర్మాణం వ్యవసాయ ఎరువుల తయారీ పండ్ల తోటలు పెంపకం వ్యవసాయ బావుల నిర్మాణం వల్ల వనాలు, వన మహోత్సవ లాంటి కార్యక్రమాలను పనుల జాతర కార్యక్రమం ద్వారా పల్లెలు ఆర్థిక, ఉపాధి పరంగా అభివృద్ధి చెందాలన్నారు.గ్రామీణ ప్రజలు తమ గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యక్షంగా పాల్గొనాలని అన్నారు. ఉపాధి సృష్టి, సామాజిక ఐక్యత, ప్రజల భాగస్వామ్యం పెంచడం వల్ల అభివృద్ధి సులభతరం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అద్దంకి నరేష్ ఎంపీడీవో టీ శ్రీనివాసరావు ఎంపీఓ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, సిడిపిఓ జయలక్ష్మి, ఆర్ డబ్ల్యూ ఎస్ అరుంధతి ,పంచాయతీ కార్యదర్శులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు ఉంటుంది ఎంఈఓ వై ప్రభాకర్

**మధిర, ఆగస్టు 22 జనంసాక్షి:**
మండల పరిధిలోని ఎం పి యు పి ఎస్ రాయపట్నం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జి. డేవిడ్ రాజు అధ్యక్షతన నోటు పుస్తకాల వితరణ కార్యక్రమం శుక్రవారం జరిగింది. కీర్తిశేషులు గంట సరోజినీ, సత్యం జ్ఞాపకార్థం వారి కుమార్తె గంటా రజిని ,అల్లుడు రామానంద్ 60 వేలు రూపాయలు విలువచేసే నోటు పుస్తకాలు, పెన్నులు పెన్సిల్స్ 100 మంది విద్యార్థులకు బహూకరించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గౌరవ మండల ఎంఈఓ వై ప్రభాకర్ మాట్లాడుతూ తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు ఉంటుందని, జీవితాన్ని మలుపు తెప్పేది,ప్రపంచాన్ని పరిచయం చేసేది, ఆత్మవిశ్వాసాన్ని పరీక్షించేది, సామర్థ్యాన్ని నింపేది, అక్షర జ్ఞానాన్ని కలిగించేదే విద్య అని అన్నారు. ఆ విద్య విద్యార్థులందరూ నేర్చుకుని మంచి పౌరులుగా జీవించాలని తెలిపారు .పాఠశాల హెచ్ఎం జి. డేవిడ్ రాజు మాట్లాడుతూ గంట రజనీ కి ,రామానంద్ కి హరిబాబు గారికి, పాఠశాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులందరూ నోటు పుస్తకాలను చక్కగా వినియోగించుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయులు జి.జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఇది ఒక వరమని గంట రజిని, రామానంద్ గార్లది మంచి హృదయమని వారు విద్యకి సేవ చేయడం చాలా అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు టి. అజయ్ కుమార్, జె.విజయ మేడం, కె . అర్జున్ , జె.విశ్వనాథం , టి .మహేందర్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మధిరలో నారాయణ గుప్తా 43 వ వర్ధంతి





**మధిర, ఆగస్టు 22 జనంసాక్షి:**
మధిర గాంధీ బిరుదాం కితులు, ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు, కీర్తిశేషులు దేశభక్త మిర్యాల నారాయణ గుప్తా 43 వ వర్ధంతి శుక్రవారం శ్రీ వాసవి ఆర్య వైశ్య కళ్యాణ మండపం లో ఘనంగా నిర్వహించారు. వాసవి ఆర్య వైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులైన కురువెళ్ళ కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కురువెళ్ళ కృష్ణ మాట్లాడుతూ మిరియాల నారాయణగుప్త సేవలను కొనియాడారు. అనంతరం ఉత్తమ అవార్డు గ్రహీత తహసిల్దార్ రాళ్ల బండి రాంబాబును శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండప అధ్యక్ష, కార్యదర్శులు తాసిల్దారును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం ప్రధాన కార్యదర్శి నాళ్ళ శ్రీనివాసరావు, ఇరుకుళ్ల లక్ష్మీనరసింహారావు, వనమా సూరి, మధిర తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు, డాక్టర్ రామనాథం, డాక్టర్ కొండలరావు, రంగ హనుమంతరావు, మిరియాల రమణగుప్త, మాధవరపు నాగేశ్వరరావు, గుండేల మత్తయ్య, పుల్లఖండం చంద్రశేఖర్, కుంచం కృష్ణారావు, చారు గుండ్ల లక్ష్మీ నరసింహమూర్తి,కపిలవాయి జగన్మోహన్రావు, చెదే రామకోటేశ్వరరావు, ఇరుకుల్ల సురేష్, కాజా శ్రీనివాసరావు, నేరెళ్ల శ్రీనివాసరావు, కోన నరసింహారావు, కోన శ్రీనివాసరావు, పల్లపోతు ప్రసాదు, పుల్ల ఖండం సత్యనారాయణమూర్తి, వేములపల్లి ప్రసాదు, నందిగామ పురుషోత్తం, గుండెల సూర్యప్రకాశరావు, కాజా చక్రం,కళ్యాణ మండప కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారమే మా ధ్యేయం ఎమ్మెల్యే జారె

**చంద్రుగొండ, ఆగస్టు 22( జనం సాక్షి):**
ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ప్రభుత్వం పని చేస్తుందని అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తెలిపారు. శుక్రవారం చంద్రుగొండ మండలం లో పనుల జాతర లో భాగంగా సీతాయిగూడెం, మంగయ్య బంజర,వెంకటయ్య తండా గ్రామాల్లో సిసి రోడ్లు ఎంపీపీ ఎస్ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణాలకు శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం మునగ ప్లాంటేషన్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు భోజ్యానాయక్, అంకిరెడ్డి కృష్ణారెడ్డి, ఫజల్ బక్ష్, బొర్రా సురేష్, సారేపల్లి శేఖర్, మహేష్, ఎంపీడీవో బయ్యారపు అశోక్, తహసిల్దార్ సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**మధిర, ఆగస్టు 22 జనంసాక్షి:**
మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ ప్రణాళిక శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క కృషితో మంజూరైన మధిర, చిలుకూరు, దెందుకూరు గ్రామాలకు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ లబ్దిదారులకు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార, మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, పాటిబండ్ల సత్యంబాబు, పత్తేపరపు సంగయ్య, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్, బీసీ సెల్ అధ్యక్షుడు బిట్రా ఉద్దండయ్య, పట్టణ ఐఎన్టీయూసీ అధ్యక్షుడు షేక్ బాజీ, ఆత్మ కమిటీ డైరెక్టర్ అల్లాడి గోపాలరావు, పట్టణ డివిజన్ కమిటీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు, బండారు నరసింహారావు, బోల్లెద్దు రాజేంద్ర, మైలవరపు చక్రి, నూర్ మొహమ్మద్, మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి రహీం, ఊట్ల రాంబాబు, SVV నాయుడు, తన్నీరు రామకృష్ణ పాల్గొన్నారు.

## చంద్రుగొండ జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులుగా ఎలమారెడ్డి ఉప్పల్ రెడ్డి

**చంద్రుగొండ, ఆగస్టు 22(జనంసాక్షి):**
చంద్రుగొండ జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులుగా ఎలమారెడ్డి ఉప్పల్ రెడ్డి పదోన్నతపై పాఠశాలలో శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఎం.సత్యనారాయణ, మాజీ ప్రధానోపాధ్యాయులు ఎండి వాజిద్ లు తోపాటు ఉపాధ్యాయులు మధు, రాజ శ్రీ, లక్ష్మణ్, వీరన్న, సత్యవాణి,క్రైసర్, కాంప్లెక్స్ సిఆర్పి సేవియా, తదితరులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.



# గణేష్ ఉత్సవాల నిర్వాహకులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి

## ఏసీపీ మధుసూదన్ రెడ్డి





**చౌటుప్పల్, ఆగస్టు 22 (జనం సాక్షి):** గణేష్ ఉత్సవాల నిర్వాహకులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని ఏసీపీ పి. మధుసూదన్ రెడ్డి సూచించారు. శుక్రవారం ఉదయం బిఆర్ కె ఫంక్షన్ హాల్‌లో గణేష్ ఉత్సవ కమిటీల నిర్వాహకులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. గణేష్ మండపాల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీజేలకు ఎలాంటి అనుమతులు లేవని, వాటిని పూర్తిగా నిషేధిస్తున్నామని తెలిపారు. రాత్రి 10 గంటల తర్వాత లౌడ్ స్పీకర్లను తప్పనిసరిగా ఆఫ్ చేయాలని, ఈ విషయంలో సుప్రీంకోర్టు నిబంధనలను పాటించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైక్ పర్మిషన్ కోసం సంబంధిత ఏసీపీని సంప్రదించి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. గణేష్ విగ్రహాల ఏర్పాటు కోసం ప్రజల నుంచి బలవంతంగా డబ్బులు వసూలు చేయకూడదన్నారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా గణేష్ మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండపం ఏర్పాటు చేసే స్థలం గురించి సంబంధిత శాఖలకు ముందుగానే సమాచారం ఇవ్వాలని తెలిపారు. మహిళలపై, యువతులపై ఈవ్ టీజింగ్‌లకు తావు లేకుండా చూడాలని, మండపం వద్ద ఇద్దరు లేదా ముగ్గురు కమిటీ సభ్యులను ఎల్లప్పుడూ ఉంచాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలు, పేకాట వంటివి జరగకుండా చూసుకోవాలని కోరారు. మండపం వద్ద విద్యుత్ తీగలతో జాగ్రత్తగా ఉండాలని, షార్ట్ సర్క్యూట్‌లు జరగకుండా మంచి నాణ్యత గల వైర్లను ఉపయోగించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి విగ్రహాలను, చిన్న విగ్రహాలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. నిమజ్జనం రోజున పోలీసుల సూచనల మేరకు విగ్రహాలను నిమజ్జనం చేయాలని, చిన్న పిల్లలను నిమజ్జనానికి తీసుకెళ్లవద్దని, ప్రమాదాలకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువుల గురించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎటువంటి పుకార్లను నమ్మవద్దని, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు నిరంతర నిఘా ఉంటుందని తెలిపారు. భక్తులు మద్యం సేవించి ఉత్సవాలకు రావొద్దని కోరారు. నిమజ్జనం చేసేటప్పుడు ప్రమాదకర విన్యాసాలు, సెల్ఫీలు దిగడం వంటివి చేయవద్దని హెచ్చరించారు. గణేష్ విగ్రహం తీసుకువెళ్లే మార్గంలో ముందుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రజలు పోలీసులకు ఎల్లప్పుడూ సహకరించాలని ఏసీపీ కోరారు ఈ సమావేశంలో ఎస్.ఓ.టి. అడిషనల్ డీసీపీ నంద్యాల నరసింహారెడ్డి, ఇన్స్పెక్టర్ జి. మన్మధ కుమార్, ఎస్సైలు కనకటి యాదగిరి, కృష్ణ మాల్, రమేష్, నర్సిరెడ్డి, ఉపేందర్ రెడ్డి, అజయ్ భార్గవ్, మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, ప్రజా ప్రతినిధులు, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# వీధి కుక్కల నియంత్రణపై అవగాహన

### ఒక మార్పు - అభివృద్ధికి మలుపు...స్వచ్ఛతపై తొలి అడుగు

**దేవరకొండ, ఆగష్టు 22 (జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన వందరోజుల కార్యాచరణపై కలెక్టర్ ఆదేశాల మేరకు దేవరకొండ పురపాలక సంఘం వందరోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో వీధి కుక్కల నియంత్రణపై అవగాహన మరియు రేబిస్ వ్యాధి నిరోధకటికాల కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో స్థానిక ఆర్డిఓ ఎస్ రమణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ సుదర్శన్ ముఖ్యఅతిథిగా పాల్గొని టీకా యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ వీధి కుక్కలు పెంపుడు కుక్కలతో ఎలా ప్రవర్తించాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం వీధి కుక్కలకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డిపార్ట్మెంట్ జెడి, వెటర్నరీ డాక్టర్లు నాగయ్య, ధనలక్ష్మి, శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, ప్రధానోపాధ్యాయులు చెరుపల్లి శ్రీనివాసులు, మున్సిపల్ మేనేజర్ రాజేష్ కుమార్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ నాయక్ వార్డు ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది, వెటర్నరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# పట్టణ భాజపా నాయకుల అక్రమ అరెస్ట్‌ని ఖండిస్తున్నాం

### ✧ పట్టణ బిజెపి అధ్యక్షుడు కొండ హరీష్ గౌడ్

**హుజూర్ నగర్, ఆగస్టు 22 (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ హుజూర్ నగర్ పట్టణ నాయకులను, పోలీసులు అక్రమ అరెస్టు చేయడాన్ని బీజేపి నాయకులు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం తెల్లవారుజామున బిజెపి కార్యకర్తల ఇళ్లకు వెళ్లి అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ హుజూర్ నగర్ పట్టణ అధ్యక్షుడు కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో 'గో బ్యాక్ మార్వాడి' అనే నకిలీ ఉద్యమం నడుస్తుందని ఇది ఒక వర్గం వారిని ప్రోత్సహించి వారి ఓటు బ్యాంకు కొరకు ప్రత్యేకించి హిందువులను విడదీయాలనే కుట్రలో భాగంగా చేస్తున్నారని ఇందులో హిందువులెవరు బాధితులు కావద్దని తెలిపారు. ఈ దేశం మన అందరిదీ అని ఈ దేశంలో ఎవరైనా ఎక్కడైనా కులాలు, మతాలకతీతంగా ఉద్యోగాలు కానీ, వ్యాపారాలు గాని చేసుకోవచ్చని ఇది రాజ్యాంగం మనందరికీ కల్పించిన హక్కు అన్నారు. దీనిని ప్రశ్నించినందుకు బిజెపి నాయకులను అరెస్టు చేయడం ఎంతవరకు న్యాయమని, అలాగే రాష్ట్రంలో పోలీసు రాజ్యం నడుస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టుకొని బిజెపి కార్యకర్తలను భయపెట్టాలని చూస్తుందని, ఇది ఎన్నాళ్లో కొనసాగదని ఇలాగే కొనసాగితే ప్రజాస్వామ్యంలో ఏదో ఒక రోజు ప్రజాగ్రహానికి గురికావాల్సి వస్తుందని తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో బిజెపి పట్టణ అధ్యక్షుడు కొండ హరీష్ గౌడ్, జిల్లా నాయకులు దేనుమకొండ రామరాజు, ఇంటి రవి, పట్టణ ప్రధాన కార్యదర్శి గుండా గోపి, పట్టణ నాయకులు కంటు నాగరాజు, పులి నరసింహారావు, రంగనాథ్, రామారావు, కొప్పెర సాయి ఉన్నారు.

# మార్వాడి గో బ్యాక్..

### నకిలీ వస్తువుల అమ్మకం నిషేధించాలి

### కోదాడ వర్తక సంఘాల డిమాండ్



**కోదాడ, ఆగస్టు 22 (జనంసాక్షి):** మార్వాడి గో బ్యాక్ అంటూ కోదాడ పట్టణంలో స్వచ్ఛందంగా పలు షాపులు బంద్ కు సంపూర్ణ మద్దతు తెలిపాయి అనంతరం పట్టణంలో కాశీనాథం ఫంక్షన్ హాల్ నందు జరిగిన వర్తక సంఘం సమావేశంలో అధ్యక్షుడు కిషోర్ మాట్లాడుతూ... కోదాడ పట్టణంలో మార్వాడీలు వ్యాపార రీత్యా వచ్చి స్థానికంగా ఉన్న వ్యాపారాలు వారి వల్ల దెబ్బతింటున్నాయని రెండో రకం వస్తువులు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. వినియోగదారులను ,వ్యాపారస్తులను నష్టపరుస్తున్నారని తక్షణమే ప్రభుత్వం చొరవ తీసుకొని చిరు వ్యాపారస్తులను చిన్న దుకాణాలను ఆదుకోవాల్సిందిగా వారు కోరారు.నకిలీ వస్తువులు అమ్మకం నిషేధించాలని డిమాండ్ చేశారు. మార్వాడి గో బ్యాక్ అంటూ నినాదంతో అన్ని సంఘాలు ముందుకు రావడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు పూర్ణయ్య, కొత్త శ్రీనివాస్, చల్ల విజయ, శేఖర్, పిల్లుట్ల శ్రీనివాస్, రేపూరి వెంకటాచారి, వర్తక సంఘం సభ్యులు, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సిఐ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో శాంతి కమిటీ ఆత్మీయ సమావేశం

**కొండమల్లేపల్లి, ఆగస్టు 22 (జనంసాక్షి):** కొండమల్లేపల్లి సర్కిల్ పరిధిలోని ప్రజలందరూ మత సామరస్యానికి ప్రతీకగా నిలవాలని గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్ ఆదేశానుసారం సిఐ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం శాంతి సంఘం సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ నవీన్ కుమార్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో నిర్వహించుటకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని పట్టణంలో ఏవిధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ యంత్రాంగం ముందస్తు పటిష్ఠ భద్రతా చర్యలు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. మండప నిర్వాహకులు గణేష్ విగ్రహ నిర్వహణకు అవసరమైన అన్ని శాఖల అనుమతులు ఖచ్చితంగా తీసుకోవాలని సూచించారు. వినాయక విగ్రహాల ఏర్పాటు చేయుటకు నిర్వాహకులు ఆన్ లైన్ లో అన్ని వివరాలు పొందుపరిచి అప్లికేషన్‌ను సంబంధిత పోలీస్ స్టేషన్‌లో అందజేయాలని సిఐ సూచించారు. గణేష్ మండపాల ఏర్పాటు చేసే స్థలాల కోసం సంబంధిత శాఖల అధికారుల అనుమతులు తీసుకోవాలన్నారు. గణేష్ మండపాల కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలి. షార్ట్ సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైర్లు ఉపయోగించాలని గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లను మండపంలో ఏర్పాటు చేయాలన్నారు. గణేష్ మండపాలను ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు. అధిక శబ్ద కాలుష్యం చేసే స్పీకర్లను ఏర్పాటు చేయరాదన్నారు. మండపాల వద్ద రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలని గణేష్ ప్రతిమలు కూర్చుండబెట్టే ప్రదేశంలో మంచి నాణ్యత గల షెడ్ ఏర్పాటు చేయలన్నారు. గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శన దృష్టిలో ఉంచుకుని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలని గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట అడటం, అసభ్యకరమైన నృత్యాల ఏర్పాటు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం, పాటలు పాడటంపై పూర్తిగా నిషేధం అన్నారు. ఎవరి మనోభావాలను కూడా కించపరచరాదన్నారు. విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలని పోలీసు అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారన్నారు. మండపాల్లో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లయితే తక్షణమే డయల్ 100 గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి వదంతులను నమ్మకూడదని ఎవ్వరికైనా ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత పోలీసు వారికి లేదా డయల్ 100 కి సమాచారం అందించాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐ అజ్మీరా రమేష్, తహసిల్దార్ నరేందర్, ఎంపిడిఓ బాలరాజు రెడ్డి, విధ్యుత్ శాఖ అధికారులు, వివిధ పార్టీల ముఖ్య నాయకులు, వివిధ మతాల మత పెద్దలు, గణేష్ మండప నిర్వాహకులు, యువకులు, పట్టణ ప్రజలు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సంస్థాన్ లో ఘనంగా చిరంజీవి 70వ జన్మదిన వేడుకలు

**చిరంజీవి అభిమాన,సేవాసమితి అధ్యక్షులు పాలకుర్ల యాదయ్య గౌడ్(సూర్య) ఆధ్వర్యంలో**

సంస్థాన్ నారాయణపురంఆగస్టు 22. (జనంసాక్షి ) సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో పద్మ విభూషణ్,జాతీయ ఉత్తమ నటుడు,మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ నేపథ్యంలో నారాయణపురం స్థానిక చౌరస్తాలో ఆయన అభిమానులు ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి,కేక్ కట్ చేయించి మెగాస్టార్ చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పాలకూర్ల యాదయ్య గౌడ్,(సూర్య),మాట్లాడుతూ చిరంజీవి బ్లడ్ బ్యాంకు ను ఏర్పాటు చేసి ఎంతోమంది అనారోగ్యాలకు రక్తదాన శిబిరాలు నిర్వహించారని,ఎంతోమంది పేదలకు మేలు చేశారని తెలియజేశారు.ఆయన ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దూసరి నారాయణ గౌడ్,సురపెల్లి శివాజీ,దూసరి వెంకటేష్ గౌడ్,సంస్థాన్ నారాయణపురం మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ,పల్లె ఆనంద్ గౌడ్,వీరమల్ల వెంకటేష్ గౌడ్,రాసాల ఆంజనేయులు సాగర్,ఓరుగంటి లింగస్వామి,బద్దం లింగస్వామి(స్టాలిన్),సికిలమెట్ల ప్రభాకర్,పత్రిక విలేఖరి సింగం కృష్ణ,చిలివేరు శంకర్,జనగాం నరసింహ్మ,వడ్డేపల్లి రాములు,గొల్లూరి మహేష్,రాపర్తి బిక్షం గౌడ్,చెరుకుపల్లి నారాయణ,అభిమానులు,ప్రజలు, తదితరులు,పాల్గొన్నారు.





## మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలి

### ఘనంగా రాచకొండ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
వాసవి క్లబ్ సూర్యాపేట ప్రోగ్రాం కో ఆర్డినేటర్,జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు,పబ్లిక్ క్లబ్ ఇసి మెంబర్ గా, భానుపురి సేవా బృందం ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఐదు సంవత్సరాల నుండి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న నిత్యాన్నదానంలో రాచకొండ శ్రీనివాస్ అందిస్తున్న సేవలు అభినందనీయమని పలువురు పట్టణ ప్రముఖులు అన్నారు.రాచకొండ శ్రీనివాస్ పుట్టిన రోజు సందర్భంగా కొత్త మార్కెట్ కనకదుర్గ అమ్మ వారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం రాచకొండ శ్రీనివాస్ దంపతులు ఫ్రూట్ కటింగ్ చేయించి, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దేవగన్నేరు మొక్కను నాటారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు రాచకొండ శ్రీనివాస్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మిర్యాల సుధాకర్, సెక్రటరీ గుండా లక్ష్మయ్య, ఆర్సీ కొండ సంతోష్, కొండపల్లి లక్ష్మారెడ్డి, జిల్లా ఆర్యవైశ్యసంఘం క్రమశిక్షణ సంఘం చైర్మన్ బండారు రాజా, జిల్లా కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్, ఇంద్రవెల్లి ముత్యాలమ్మ దేవాలయం చైర్మన్ బైరు వెంకన్న గౌడ్, వాసవి క్లబ్ సూర్యాపేట ఐపిసిలు కలకోట లక్ష్మయ్య, చల్లా లక్ష్మయ్య, మిర్యాల వెంకటేశ్వర్లు, బెలిదె శ్రీనివాసులు, మిట్టపల్లి రమేష్, బజ్జూరి శ్రీనివాస్, మంచాల శ్రీనివాస్ గుప్త,జూలకంటి నాగరాజు, ఇమ్మడి శ్రీనివాస్, చల్లా సత్యనారాయణ, శ్రీరంగం రాము, కనకదుర్గ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ లో మార్వాడి గో బ్యాక్ నిరసన ర్యాలీ



**చౌటుప్పల్, ఆగస్టు 22 (జనంసాక్షి):**
మార్వాడీలు స్థానిక వ్యాపారుల ఉపాధిని దెబ్బతీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ పట్టణం కేంద్రంలోని వ్యాపారులు శుక్రవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఓయూ జేఏసీ పిలుపు మేరకు మార్వాడీ హటావో తెలంగాణ వ్యాపారి బచావో నినాదాలతో స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేసి నిరసన తెలిపారు. అనంతరం వివిధ వ్యాపార సంఘాల నాయకులు, చిరు వ్యాపారులు ర్యాలీలో నిర్వహించారు. ఈ సందర్భంగా క్లాత్ అసోసియేషన్ అధ్యక్షుడు కర్నాటి శ్యామ్, స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు కందుకూరు కిషోర్ కుమార్ లు మాట్లాడుతూ ఆహార ఉత్పత్తులు, సరుకుల కల్తీ దందాలో 97 శాతం మార్వాడీలే ఉన్నారని వారు ఆరోపించారు. కార్యక్రమంలో తడక నరసింహ, కొండోజు సంతోష్, ముటుకుల్లోజు శ్రవణ్, సుంకోజు సంపూర్ణ చారి, సుంకి గణేష్, జిల్లా చంద్రయ్య, పులిపాటి చిరంజీవి, పున్న రామకృష్ణ, మసనం యాదగిరి, బాష్పాల జగదీష్, గంజి రవి, వెంకటాచారి,,దాసోజు భిక్షమాచారి,మారోజు పాండు,చొల్లేటి శ్రీను, మల్లికార్జున్,ప్రదీప్, నగేష్,రామాచారి,నరసింహ చారి,కృష్ణ,పాండు,సిహెచ్. బిక్షమాచారిరావుల ముత్యాలు, ఇమ్మడి కిషోర్, గోశిక స్వామి, పున్న సత్యనారాయణ, పిల్లలమర్రి అశోక్, జిల్లా భిక్షం, హరి శంకర్, పెద్దగోని రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## భువనగిరి ఖిల్లా రోప్ వే పనులు ప్రారంభమైన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి పాలాభిషేకం చేసిన భాజపా పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం

**భువనగిరి,ఆగస్టు 22 (జనంసాక్షి)**
భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరామ్ ఆధ్వర్యంలో భువనగిరి ఖిల్లా రోప్ వే పనులు ప్రారంభమైన సందర్భంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు పట్నం శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం యాదాద్రి భువనగిరి జిల్లా అభివృద్ధి లో భాగంగా యాదాద్రి వరకు ఎంఎంటిఎస్ రైలు, బీబీనగర్ ఎయిమ్స్ అలాగే భాగ్యనగర్ కు చెరువలో ఉన్న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఉన్న భువనగిరి ఖిల్లా అభివృద్ధి లో భాగంగా కేంద్రం స్వదేశీ దర్శన్ లో భాగంగా ఖిల్లా కు రోప్ వే ఏర్పాటుకు 53 కోట్ల రూపాయలు కలెక్టర్ కి నిధులు మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జైనపల్లి శ్యాంసుందర్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా , చందుపట్ల వెంకటేశ్వర రావు , సుర్వి శ్రీనివాస్ గౌడ్ , జిల్లా కార్యదర్శి మేడి కోటేష్, ఆకుతోట రామకృష్ణ, మంగు నరసింహారావు,చిరిక సురేష్ రెడ్డి, జనగాం నరసింహచారి, బండారు లోకేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాళ్లబండి కృష్ణచారి, యాట వెంకట్, కొల్లోజు సతీష్, కొలిచిలిమ మల్లికార్జున్, తిరుమలేష్, కానుకుంట్ల రమేష్, తాడూరి బాల శంకర్, నాగరాజు, వాస నర్సింగ్, అజయ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ జీవిత భీమా పాలసీదారు కుటుంబానికి ఆర్థిక ధీమా

### శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ నరేందర్




**మాడ్గులపల్లి, ఆగస్టు 22 జనం సాక్షి:**
శ్రీరామ్ జీవిత భీమా పాలసీదారు కుటుంబానికి ఆర్థిక ధీమా కల్పిస్తుందని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ నరేందర్ అన్నారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మిర్యాలగూడ బ్రాంచ్ లో చింతలచెరువు గ్రామానికి చెందిన గాదె సైదులు శ్రీరామ్ జీవిత బీమా పాలసీ తీసుకొని ఇటీవల గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. మృతుడు గాదె సైదులు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లో పిఏబి పాలసీ తీసుకొని రూ .66,311 రూపాయల ప్రీమియం చెల్లించడం జరిగింది. పాలసీదారుడు మృతి చెందడంతో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ అందించిన రూ.6 లక్షల, 61 వెయ్యి పిలువగల బీమా చెక్కును శుక్రవారం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ నరేందర్ , డివిజనల్ మేనేజర్ రాజిరెడ్డి ల చేతుల మీదుగా అందజేశారు. అనంతరం మాట్లాడుతూ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో బీమా పాలసీ పొందిన ప్రతి ఒక్క కుటుంబానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆర్థిక ధీమా ధీమా కల్పిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ భీమా పాలసీ పొంది తదనంతరం తమ కుటుంబాలకు ఆర్థికపరమైన భీమాను కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఏరియా మేనేజర్ వెంపటి రాజేష్, వాకిటి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ కాంపాటి వెంకన్న, డెవలప్మెంట్ ఆఫీసర్ ఉల్లేందుల శ్రీనివాస్, ఏడాకుల అశోక్, రమేష్, రేణుక, లింగాల సైదులు తోపాటు ఏజెంట్ మిత్రులు చంద్రశేఖర్, ప్రవీణ్, సతీష్, వేంకటరెడ్డి, జానకి రాములు, సురేష్ బ్రాంచ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ‘పనుల జాతర 2025’ కార్యక్రమం ప్రారంభం

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం

గ్రామీణ అభివృద్ధి, ఉపాధి, పల్లెల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన పనుల జాతర 2025’ కార్యక్రమాన్ని ప్రత్యేక అధికారి పాండవుల శంకర్ శుక్రవారం ప్రారంభించారు. మైనంపల్లి, మర్రిచెట్టు తండా, గ్రామాలలో ఇంకుడు గుంతలు పసుల కొట్టం పనులను వారు ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వీధితోపాటు మాజీ ఎంపీటీసీ యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొర్ర రామ్ సింగ్ నాయక్,పంచాయతీ కార్యదర్శులు అంబేద్కర్,కీర్తి,పులిజాల వెంకటయ్య,మాజీ ఉపసర్పంచ్,వార్డు సభ్యులు, హెల్త్ సిబ్బంది,పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

జనం సాక్షి @ దేవరకొండ



# బూటకపు అబద్ధపు మాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

**❑హామీలు అమలు చేయటంలో విఫలం ❑ బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నిమ్మల నవీన్ రెడ్డి**



**మాడ్గులపల్లి,ఆగస్టు 22 (జనంసాక్షి)**
తెలంగాణ ప్రజలను బూటకపు అబద్ధపు మాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నిమ్మల నవీన్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నిమ్మల నవీన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 420 సాధ్యం కానీ హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు లేని విధంగా రైతులు యూరియా కోసం పడిగాపులు కాస్తున్నా పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో జరుగుతుందన్నారు. అయినప్పటికీ రైతుల పట్ల కనికరము రావడం లేదన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం మొండి వైఖరిని మార్చుకోని రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులోకి తేవాలని ఆయన సూచించారు . కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం పేరుతో, ఆడపడుచులకు మహాలక్ష్మి పథకం కింద ప్రతి నెలకు 2500 రూపాయలు అని చెప్పి మోసం చేసిందన్నారు. రైతులకు ప్రకటించిన రుణమాఫీ 40శాతం పూర్తికాలేదని ప్రస్తుత వానకాలం సీజన్ లో రైతులు సాగుచేసిన పంటలకు అవసరమైన యూరియాను అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విపలమైందని ఆయన ఆరోపించారు. ఏడాదిన్నరకాలంలోనే కాంగ్రెస్ పార్టీపై ప్రజలు పెట్టుకున్న ఆశలు అడియాసలు అయ్యాయని దీంతో ప్రజావ్యతిరేకతను చెవి చూడాల్సి వస్తుందని భయంతోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెనుకంజ వేస్తుందన్నారు. ముఖ్యమంత్రి మంత్రుల మాటలకు చేతలకు పొంతన లేకుండా ఎవరేమి మాట్లాడు తున్నారో తెలియని అయో మాయా పరిస్థితుల్లో అధికారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైన కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లు తెరిచి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



## మార్వాడి గో బ్యాక్ కార్యక్రమంలో భాగంగా గుర్రంపోడులో పాఠశాలల బంద్

**గుర్రంపోడు ఆగస్టు 22 (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఓయూ జెఎసి విద్యార్థుల పిలుపుమేరకు నిర్వహిస్తున్న మార్వాడి గో బ్యాక్ బంద్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గుర్రంపోడు జేఏసీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాల ల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజస్థాన్ మార్వాడీల దౌర్జన్యాలకు తెలంగాణ ప్రజలు, ఎస్సీ,ఎస్టీ,బీసీలు ఇబ్బందులకు లోనవుతున్నారని పట్టణాల నుండి పల్లెల వరకు మార్వాడీల వ్యాపారాలు తెలంగాణ చిరు వ్యాపారస్తులను దెబ్బతీయడమే కాకుండా వారిని ఇబ్బందుల పాలు చేస్తున్నారని ఓయూ జేఏసీ విద్యార్థుల పిలుపుమేరకు మండలంలోని అన్ని పాఠశాలలను బందు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో చందు,బన్నీ, ఫయాజ్,ఇమ్రాన్ లోకేష్ , తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల వద్ద విద్యుత్ భద్రతా చర్యలు పాటించాలి

**విద్యుత్ ఏఈ శ్రీకాంత్ రెడ్డి**



**గుర్రంపోడు ఆగస్టు 22 (జనంసాక్షి)**
గుర్రంపోడ్: గణేష్ మండపాల వద్ద విద్యుత్ భద్రతా చర్యలు పాటించాలని విద్యుత్ ఏఈ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మండపాల వద్ద విద్యుత్ వినియోగానికి తగ్గట్టుగా నాణ్యమైన విద్యుత్ వైర్లను ఉపయోగించాలని, అతుకులు కలిగిన వైర్లను, పాత వైర్లను వాడ వద్దని ఆయన అన్నారు. మండపాల వద్ద విద్యుత్ సమస్యలు ఏర్పడితే అధికారులకు తెలియజేయాలని అన్నారు. ఎల్టీ, హెచ్టి విద్యుత్ లైన్ల కింద మండపాలను ఏర్పాటు చేయవద్దని, అత్యవసర సమయాల్లో 1912 నెంబర్ ఫ్యూస్ ఆఫ్ కాల్ కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ఆయన అన్నారు. నిమజ్జన సమయంలో విద్యుత్ అధికారులకు ముందస్తు సమాచారం అందించి అధికారులకు సహకరించాలని అన్నారు.




## కొండమల్లేపల్లిలో మార్వాడి వ్యాపారాలపై నిరసన

**కొండమల్లేపల్లి, ఆగస్టు 22 (జనంసాక్షి):**
మార్వాడీల వ్యాపారాలకు వ్యతిరేకంగా శుక్రవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని వివిధ వర్తక, వ్యాపార సంఘాల ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా అన్ని దుకాణ సముదాయాలు పూర్తిగా బంద్ ను కొనసాగించారు. గోబ్యాక్ మార్వాడీస్ అంటూ నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయా వర్తక సంఘాల నాయకులు మాట్లాడుతూ నార్త్ ఇండియా నుండి మన ప్రాంతాలకు వలస వచ్చి తమకు ఉపాధి లేకుండా చేస్తున్నారని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని అన్ని వర్తక వ్యాపార సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

**బిజెపి మర్రిగూడ మండల పార్టీ అధ్యక్షులు పాత్లావత్ రాజేందర్ నాయక్**

మర్రిగూడ, ఆగస్టు 22( జనంసాక్షి)
పోలీసుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి మర్రిగూడ మండల పార్టీ అధ్యక్షుడు పత్లావత్ రాజేందర్ నాయక్ అన్నారు, శుక్రవారం భారతీయ జనతా పార్టీ చేపట్టిన అసెంబ్లీ ముట్టడిలో భాగంగా ఉదయం బిజెపి మండల నాయకులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం అని అరెస్టులకు భయపడే పరిస్థితి లేదు అని ఉద్యమాన్ని ఎవరు ఆపలేరు కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క వైఖరిని తీవ్ర స్థాయిలో ఖండించారు,అరెస్ట్ అయిన వారిలో జిల్లా నాయకులు గ్యార గోపాల్, పందుల రాములు గౌడ్, జర యాదగిరి, మామిడి పరశురాం, పొనుగోటి మహేష్ ఉన్నారు.

## నూతనంగా బాధ్యతలు చేపట్టిన గెజిటెడ్ హెచ్ఎంకు శుభాకాంక్షలు తెలిపిన ఉపాధ్యాయులు

**మర్రిగూడ, ఆగస్టు 22(జనంసాక్షి)**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్రిగూడ నూతన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టిన జాటోత్ రూప్సింగ్ ని మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, ట్రైబల్ టీచర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉదావత్ లచ్చిరాం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మండలంలోని ప్రభుత్వ విద్య బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి బిట్టు శ్రీనివాస్, పిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శి మాస బాలరాజు మరియు ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## మొక్కలు నాటడం సామాజిక బాధ్యత

# మొక్కలు ప్రాణకోటికి జీవనధారం

**రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యదర్శి, అంకం చంద్రమౌళి, దేవరకొండ**

**దేవరకొండ, ఆగస్టు 22(జనంసాక్షి)**
పురాతన కాలం నుంచి ప్రకృతిని ప్రేమించి, పూజించే సంస్కృతి ఉన్న దేశం మనది. 'కొమ్మ చెక్కితె బొమ్మరా కొలిసి మొక్కితె అమ్మరా.. ఆదికే ఇది పాదురా కాదంటె ఏదీ లేదురా.."అని కవి అందెశ్రీ అన్నట్లు.. చెట్టులోనూ దైవత్వం చూసే ధర్మం మనది. మనిషి పుట్టినప్పటి నుంచి మొదలు చనిపోయి కట్టె కాలే వరకు కూడా చెట్టుతో ఉన్న రుణం తీరనది. మనుషులతోపాటు జీవకోటి మనుగడకు మొక్కలు, చెట్లు అవసరం. మన వేదాలు, పురాణాలు కూడా వృక్షసంపదను రక్షించాలని వృక్షో రక్షతి రక్షిత చెబుతున్నాయి. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి అవి వృక్షాలుగా ఎదిగే వరకు సంరక్షించడం సామాజిక బాధ్యత అని దేవరకొండ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యదర్శి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంకం చంద్రమౌళి అన్నారు. వృక్షో రక్షితం రక్షిత అనే సూక్తిని పాటిస్తున్న విశ్రాంత ఉద్యోగి అంకం చంద్రమౌళి వాతావరణ కాలుష్యం జరుగకుండా గత 13 సంవత్సరాలనుండి తన ఇంటి ఆవరణలో, ఇంటి



చుట్టూ కానుగు, వేప, గన్నేరు, ఉసిరి, పారిజాతం,మామిడి, తిప్ప తీగ, శంకు, కరివేపాకు, మందారం, తులసి, నూరు వరహాలు, బొడ్డు మల్లె, పచ్చపూలు, కలమంద మొదలగు 20 రకాల చెట్లు, మొక్కలు నాటి వాటిని కుటుంబ సభ్యులతో కలిసి పరిరక్షణ చేస్తున్నారు. వారిని జనం సాక్షి పలుకరించగ నాకు చిన్నప్పటి నుండి మొక్కలంటే చాలా ఇష్టమని, తాను పనిచేసిన పాఠశాలలో కూడ సిబ్బంది సహకారంతో చెట్లు నాటి పరిరక్షించే వాడిని అని అన్నారు. ఏవరైనా వారి ఇంటి పరిసరాలను పరిశీలిస్తే నిజంగా మనము జనసంచారంలో ఉన్నామా లేక అడివిలో వున్నామా, తోటలో వున్నామా అనిపిస్తుంది. తమ పెన్షనర్స్





భవనంలో కూడ మొక్కలు నాటి పరిరక్షణ చేస్తున్నారు. మొక్కలను, చెట్లను నాటి వాటిని మనము కాపాడి పరిరక్షిస్తే అవి మనకు ఆక్సిజన్ అందించి మనను కాపాడు తాయని, మొక్కల పెంపకం వల్ల పర్యావరణం సమ తుల్యత పెరిగి మానవ మనుగడకు ప్రాణాధారం అవుతాయని అన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు.

# ఓపెన్ యూనివర్సిటీలో అడ్మిషన్స్ చివరి గడువు

◆ యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బి. ధర్మానాయక్

**హుజూర్ నగర్, ఆగస్టు 22 (జనంసాక్షి):** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2025-26 విద్యా సంవత్సరానికి డిగ్రీ, పీజీ కోర్సులలో అతి తక్కువ ఫీజులతో అడ్మిషన్లు పొందెందుకు ఈనెల 30 వ తేదీ చివరి గడువు ఉందని యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బి. ధర్మానాయక్ తెలిపారు. హుజూర్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలోని స్టడీ సెంటర్ లో డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ బి రామారావు అధ్యక్షతన శు క్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ ధర్మానాయక్ మాట్లాడుతూ అతి తక్కువ పీజుతో దేశంలో ఏ యూనివర్సిటీ అందించని ఉన్నత విద్యను కేవలం బి.ఆర్.ఓయు లో బిఎ, బికాం, బిఎస్ సి, ఎంఏ, ఎంకాం, ఎం ఎస్ సి, డిప్లొమా కోర్సులలో చదువుకునేదుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.



**సమత' ఫ్రీషిప్లు నిపుణ ఫెలోషిప్లు**

సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడం కోసం యూనివర్సిటీ వి సి డాక్టర్ గంట చక్రపాణి తీసుకున్న నిర్ణయంతో సమత' ఫ్రీషిప్లు నిపుణ ఫెలోషిప్లు ఇవ్వబోతున్నామన్నారు. సమత ప్లీషిప్ ఆదివాసీలు, ప్రాచీన గిరిజనులు, ట్రాన్స్ జెండర్ లు, శారీరక వికలాంగులు, దివ్యాంగులకు ఉచిత విద్యను (అడ్మిషన్ ఫీజు 500 ) తో అందించబోతున్నాం అని తెలిపారు. ఇప్పటివరకు దేశంలో ఏ విశ్వవిద్యాలయం కూడా ఈ ప్రయత్నం చేయలేదని తెలిపారు. దీనివల్ల తెలంగాణలో ట్రాన్స్ జెండర్ తోపాటు దివ్యాంగులు, వెనుకబడిన వర్గాలైన గొండు కోయ, చెంచు, ఆదివాసులు ఎలాంటి ఫీజు లేకుండా ఉన్నత చదువులు చదువుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అదేవిదంగా వివిధ కారణాల చేత తమ విద్యను మధ్యలో వదిలేసిన వారు, ముఖ్యంగా గృహిణిలు, ఉద్యోగస్తులు ఉన్నత విద్యను అభ్యసించాలని ఆసక్తి ఉన్నవారు ఎవరైనా యూనివర్సిటీ అందిస్తున్నటువంటి చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

**అడ్మిషన్ లకు అర్హతలు ఇవే**

ఇంటెర్మీడియేట్ తత్సమానమైన రెండు సంవత్సరాల ఐటిఐ, ఓపెన్ ఇంటర్, 10o2 కోర్సు చదివిన వాళ్ళు పాలిటెక్నిక్ కోర్సు లో ఉత్తీర్ణులైన విద్యార్థులు అడ్మిషన్ తీసుకోవచ్చున్నారు. వెబ్ సైట్లో దరఖాస్తు చేసుకొని మీరు ఎంచుకున్న ( సమీపంలోని ) స్టడీ సెంటర్లో సంప్రదించాలన్నారు. సర్టిఫికెట్స్ వెరిఫై చేయించుకున్న తరువాత ట్యూషన్ ఫీజు చెల్లించవచ్చున్నారు. బిఎ. బికాం. బిఎస్ సి ద్వితీయ, తృతీయ సంవత్సర విద్యార్థులు కూడా ట్యూషన్ ఫీజు చెల్లించాలన్నారు. డిగ్రీ, పీజీ రెండవ, మూడోవ సంవత్సర విద్యార్థులు కూడా ట్యూషన్ ఫీజు చెల్లించాలన్నారు. అడ్మిష ప్రక్రియలో ప్రతి సంవత్సరం ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రథమ స్థానంలో ఉంటుందని అదే స్ఫూర్తిని అందరు కొనసాగించి అత్యధికమంది అర్హులైన వారు అడ్మిషన్ చేసుకునేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో యూనివర్సిటీ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ అసిస్టెంట్ ప్రొపెసర్ డా కంభంపాటి యాదగిరి, సెంటర్ కోఆర్డినేటర్ బాలరాజు , భూక్యా సైదా ,కౌన్సిలర్లు ,కాలేజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తుంగతుర్తిలో మార్వాడి వ్యాపారాలకు గో బ్యాక్ అంటూ నిరసన ర్యాలీ..

**తుంగతుర్తి ఆగస్టు 22 (జనం సాక్షి)** తుంగతుర్తి మండల కేంద్రంలో శుక్రవారం ఓయూ జేఏసీ పిలుపు మేరకు "మన ఊరు %-% మన దుకాణం" నినాదంతో మార్వాడీల వ్యాపారాలపై వ్యతిరేకంగా స్థానికులు వ్యాపారులు నిరసన ర్యాలీని చేపట్టారు. స్థానిక వ్యాపారులు మెయిన్ రోడ్డు చౌరస్తా వద్ద గుమికూడి నినాదాలు చేస్తూ, నిరసన ర్యాలీ చేశారు. మన వ్యాపారాలను ప్రోత్సహించాలని మార్వాడి వ్యాపారాలను వ్యతిరేకించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక వ్యాపారస్తులు మాట్లాడుతూ, మన ఊరు మన వ్యాపారం నినాదం తోనే శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. వారి వ్యాపారాల వల్ల మా వ్యాపారాలు తీవ్రంగా నష్టపోతున్నాయని అన్నారు. స్థానిక వ్యాపారులు జిఎస్టి బిల్లుతో వ్యాపారం చేస్తుంటే మార్వాడి వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి జిఎస్టి, లేకుండా బిల్లులు ఇవ్వకుండా వ్యాపారాలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. మార్వాడీల వలన స్థానిక వ్యాపారులు ఆర్థిక నష్టాలు ఎదుర్కొంటున్నారని, మన ప్రాంత ప్రజలకు ఉపాధి అవకాశాలు తగ్గుతున్నాయన్నారు. అందుకే మన ఊరు %-% మన దుకాణం కోసం మేము పోరాడుతున్నాం అని, వారు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో మొబైల్, క్లాత్, గోల్డ్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్స్, హార్డ్వేర్ %ఽ% సిమెంట్, కిరాణం యూనియన్లు, నాయకులు వ్యాపారస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వినాయక విగ్రహాలు ఏర్పాటుకు పోలీసు శాఖ అనుమతి తప్పనిసరి

**పోలీసు నిబంధనలు పాటిస్తూ భక్తి శ్రద్దలతో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి : మర్రిగూడ ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డి**

**మర్రిగూడ, ఆగస్టు 22 (జనంసాక్షి)** ఆగస్టు 27న నిర్వహించే వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాలు ఏర్పాటుకు పోలీసు శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని పోలీసు నిబంధనలు పాటిస్తూ భక్తి శ్రద్దలతో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి మర్రిగూడ ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డి తెలిపారు. మర్రిగూడ మండల పరిధిలోని ఆయా గ్రామాలలో, వినాయక ఉత్సవాలు నిర్వహించాలనుకుంటున్న యువత, గ్రామస్థులు పోలీస్ శాఖ అనుమతులు తప్పనిసరని, మర్రిగూడ ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డి అన్నారు. ఆన్లైన్ నందు అనుమతి కోసం https://policeportal.tspolice.gov.in/index.htm లో నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. నవరాత్రులు నిర్వహించాలనుకుంటున్న యువత, అల్లర్లు కాకుండా, ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రతిరోజు రాత్రి సమయాలలో ఆలయ ప్రాంగణం వద్ద, నిఘా పెట్టుకోవాల్సిన బాధ్యత నిర్వాహకులకు ఉండాలన్నారు. డిజేలు పెట్టడానికి అనుమతి లేవని తెలిపారు. ఘర్షణ వాతావరణాన్ని ప్రేరేపించే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. భక్తిశ్రద్దలతో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా నవరాత్రులు జరుపుకోవాలని అన్నారు. విద్యుత్ శాఖ నుండి కరెంట్ కనెక్షన్ కు తప్పనిసరి పర్మిషన్ తీసుకోవాలని, అగ్ని ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని, అర్ధరాత్రుల్లు సైతం హంగామా చేస్తూ ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని తెలిపారు. నిమర్జనం చేసే ప్రాంతాలు, తరలించే వాహనాల వివరాలు పొందుపరచాలని అన్నారు. నిబంధనలు పాటించని ఆర్గనైజషన్ పై చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు.




## రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే చర్యలు ఖాయం

**పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటీ మాచన రఘునందన్**



**మర్రిగూడ, ఆగస్టు 22 (జనంసాక్షి):** "సార్ గోడౌన్ నుంచే బియ్యం తక్కువగా వస్తున్నాయి" అనే ఫిర్యాదులు తను వినదల్చు కోలేదని,రేషన్ దుకాణం లో బియ్యం నిల్వల్లో తేడా వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్ హెచ్చరించారు.శుక్రవారం నాడు ఆయన నాంపల్లి గిడ్డంగి ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ చౌక దుకాణాలకు గత 2 రోజులుగా స్టాక్ చేరుతుందని చెప్పారు. సెప్టెంబర్ నెలలో ప్రతి రేషన్ దుకాణం తనిఖీ చేస్తానని,ప్రజా పంపిణీ ని ప్రహాసనం చేసే వాళ్లు ఎవరైనా సరే క్రిమినల్ కేసులు నమోదు చేస్తానని హెచ్చరించారు. డీలర్లు వేలి ముద్రలు కొనుక్కుంటారు.రేషన్ ఇవ్వరు అనే ఆరోపణలు, ఫిర్యాదులకు ఆస్కారం కలిగేలా డీలర్లు ప్రవర్తించకూడదన్నారు. మార్గ మధ్యలో రేషన్ నిల్వతో వెళ్తున్న లారీ ఆపి పత్రాలు తనిఖీ చేశారు.

## ఎట్టకేలకు నూతన భవనం లోకి ఎస్ టి ఓ కార్యాలయం

**నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**

**తుంగతుర్తి ఆగస్టు 22(జనం సాక్షి)** గత కొన్ని సంవత్సరాలుగా శిథిలమైన భవనంలో బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహించిన ఎస్ టి ఓ సిబ్బంది నూతన సొంత భవనంలోకి మారడంతో ఉద్యోగులు సిబ్బంది వర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు 20 లక్షల రూపాయల నిధులతో ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మించిన నూతన భవనానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఈ నూతన భవనాన్ని ప్రారంభించినందుకు సంతోషంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి. ఉమ్మడి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్. తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న కాంగ్రెస్ జిల్లా నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు ఝాన్సీ రెడ్డి. పచ్చిపాల సుమతి. జిల్లా ట్రెజరీ అధికారి రవికుమార్ ఎస్ టి ఓ వెంకన్న. తాసిల్దార్ దయానందం. ఎంపీడీవో శేషు కుమార్ తో



పాటు కాంట్రాక్టర్ సంకినేని రవీందర్రావు తదితరులు పాల్గొన్నారు.

## కొప్పోలు బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణ మాస పూజలు



**గుర్రంపోడుఆగస్టు 22 (జనంసాక్షి):** గుర్రంపోడు మండలంలోని కొప్పోలులో గల బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శు క్రవారం శ్రావణమాసం ఐదవ శుక్రవారం సందర్భంగా వేదాగమ పండితులు అన్నేపర్తి శివాజీ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి విశేష రుద్రాభిషేకాలు,పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలలో వివిధ గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం-పచ్చదనం'లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

### తహసిల్దార్ లాల్ బహదూర్, సిఐ ఎన్.వెంకటేశ్వర్లు



**రామన్నపేట,ఆగస్టు 22 (జనంసాక్షి):** స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తహసిల్దార్ లాల్ బహదూర్ శాస్త్రి,సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్. వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం రామన్నపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కుకుడాల మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వారు పాల్గొని మొక్కలు నాటి మాట్లాడారు. జీవకోటికి అత్యవసరమైన ప్రాణవాయువును అందించే మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం మనందరి బాధ్యత అని అన్నారు. వాతావరణ సమతుల్యతను కాపాడడంలో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచుతూ వాటిని సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై డి. నాగరాజు, కళాశాల ప్రిన్సిపాల్ జగదీష్, ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ఎండి తకియోద్దీన్, గౌరవ సలహాదారులు కనుతాల శశిధర్ రెడ్డి, లవణం ఉపేందర్, ప్రధాన కార్యదర్శి కొండ మల్లేశం గౌడ్, ఉపాధ్యక్షులు జినుకల శ్రీనివాస్, బోయపల్లి యాదయ్య, ఆర్గనైజర్ తెలుసూరి మల్లేశం, సహాయ కార్యదర్శులు మీర్జా హర్షద్, నడిగోడి నాగేష్, ముత్యాల రమేష్, సాంస్కృతిక కార్యదర్శి నడిగోటి కృష్ణ, సభ్యులు మద్దెగల్ల నరసింహ, నాగటి యాదయ్య, మాంద్ర సత్యనారాయణ, బొడ్డు పరశురాములు, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానికసమస్యల పరిష్కారానికి సిపిఎం పాదయాత్ర

**దాచారంలో ప్రారంభించిన సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి**

**మాడ్గులపల్లి ఆగస్టు 22 (జనంసాక్షి):** మండలంలోని 28 గ్రామ పంచాయతీలలో నెలకొన్న స్థానిక సమస్యల అధ్యాయనం, చేసి పరిష్కార మార్గం చూపేందుకు భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ మాడ్గులపల్లి మండల కమిటీ శ్రీకారం చుట్టింది. మాడ్గులపల్లి మండలంలోని 28 గ్రామ పంచాయతీలలోని స్థానిక సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం దాచారం గ్రామంలోచేపట్టిన పాదయాత్ర కు ముఖ్యఅతిథి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి నేతృత్వంలో మాడ్గులపల్లి మండల కేంద్రం నుండి చెర్వుపల్లి దాచారం నారాయణపురం పెద్దపాడు మాచనపల్లి గ్రామాలలో సమస్యలను ప్రజల నుండి అడిగి తెలుసుకోవడం జరిగింది పలు గ్రామాలలో పర్యటించి గ్రామాలలో నెలకొన్న ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ముదిరెడ్డి మాట్లాడుతూ మాడ్గుల పల్లి మండల కేంద్రం నుండి దాచారం వరకు వెంటనే బీటీ రోడ్ ఏర్పాటు చేయాలని , దాచార నుండి నారాయణపురం దారిలో ఉన్న పెద్ద వాగు దగ్గర వర్షాలు వచ్చినప్పుడు రాకపోకలు నిలిచిపోయి వ్యవసాయ పనులు చేసుకోలేకపోవడం జరుగుతోందని తక్షణమే పెద్దవాగు వద్ద హైలేవల్ బ్రిడ్జి నిర్మాణం చేయాలన్నారు. ఆయా గ్రామాలలో నెలకొని ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు .ఈ యాత్ర బృందంలో సిపిఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ , నాయకులు దేవిరెడ్డి అశోక్ రెడ్డి, పుల్లెంల శ్రీకర్ ,జుకూరి నాగయ్య, తంగెళ్ల నాగమణి ,దేవి రెడ్డి మల్లారెడ్డి, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం

**బీజేపీ చండూరు పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్**

**చండూరు, ఆగస్టు 22 ( జనం సాక్షి ) :** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర సచివాలయం ముట్టడి సందర్భంగా పోలీసులు అక్రమంగా అరెస్టులు చేయడం దుర్మార్గమని బీజేపీ చండూరు పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు శ్రీ పిన్నింటి నరేందర్ రెడ్డి లు అన్నారు. కాగా బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో శు క్రవారం నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర సచివాలయం ముట్టడి కార్యక్రమం నేపథ్యంలో శాంతి భద్రతలను కాపాడే క్రమంలో చండూరు పోలీసులు మండల పరిధిలోని కొంతమంది బీజేపీ నాయకులను ముందస్తు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ అరెస్టులు చేయడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోకుండా పాలనను గాలికి వదిలేసిందని విమర్శించారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న బీజేపీ నాయకులను అరెస్ట్ చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు ప్రతిపక్ష నాయకులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ, ఎన్నాళ్లు ఈ అక్రమ అరెస్టులతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తారని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కుతోందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు,420 హామీలను అమలు చేయకుండా ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టడం అప్రజాస్వామికమన్నారు. దీన్ని ప్రజాస్వామ్యవాదులంతా ఖండించాలన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి

**నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్**

**ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామన్న ఎమ్మెల్యే**

**నెల్లికల్ లో నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన**

**తిరుమలగిరి (సాగర్) ఆగస్టు 23 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని నాగార్జున సాగర్ నియోజకవర్గ శాసనసభ్యుడు కుందూరు జయవీర్ అన్నారు. శు క్రవారం మండలంలోని నెల్లికల్ గ్రామంలో నూతనంగా మంజూరైన అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుందని, ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల పక్షాన ఉంటుందని అన్నారు . నెల్లికల్ లిఫ్టులో భూములు కోల్పోయిన రైతులకు ఎక్కడా లేని విధంగా ఎకరాకు 24 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించామని తెలిపారు. పేదలకు తెల్ల రేషన్ కార్డులు ,ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని , మండలంలో రైతుల భూ సమస్యలు పరిష్కరించేందుకు పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి , భూ సమస్యలను కూడా పరిష్కరించామన్నారు . ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఇన్చార్జి తహసిల్దార్ అనిల్ కుమార్, ఇన్చార్జ్ ఎంపీడీవో భిక్షం రాజు, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి ,హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ ఆంగోతు భగవాన్ నాయక్ , గడ్డం సాగర్ రెడ్డి, బీలు నాయక్ ,ముని నాయక్,పమ్మి జనార్దన్ రెడ్డి, లాలూ నాయక్ తదితరులున్నారు.

## అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి.

**గుర్రంపోడు:ఆగస్టు 22(జనంసాక్షి)** గుర్రంపోడు మండలంలోని కొప్పోలు గ్రామపంచాయతీలో శుక్రవారం నూతనంగా నిర్మించనున్న అంగన్వాడీ భవనానికి నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాలలో మౌలిక వసతులను కల్పించడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్రంపోడు మండల కాంగ్రెస్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,అధికారులు పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## ఆటోమెటిక్ పాడీ క్లీనర్ల ద్వారా రైతులకు ఉపయోగం

**జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు**

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ఆటోమెటిక్ పాడీ క్లీనర్ల ద్వారా రైతులకు చాలా ఉపయోగం ఉంటుందని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పాడి క్లినర్లను ఆధునాతన ఆటోమేటిక్ పాడి క్లీనర్లుగా మార్చేందుకు ప్రకాష్ అగ్రో టూల్ కంపెనీ వారు ఇచ్చిన డెమో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఉన్న ఇబ్బందులను గమనించి ప్రభుత్వం పాత పాడి క్లీనర్లను ఆధునాతన పాడీ క్లీనర్లుగా మార్చటం జరుగుతుందని తెలిపారు. 17 తేమ శాతం తెచ్చేందుకు ఒకేసారి 30 క్వింటాళ్ల ధాన్యం ఆరబెట్టే డ్రైయర్స్ ల గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆటోమేటిక్ పాడి క్లీనర్లను పరిశీలించారుఅంతకు ముందు చివ్వెంల ఎస్టీ బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం పెట్టాలని,వంట గదిని పరిశీలించి వంట సామాగ్రిలో నాణ్యత పాటించాలని సూచించారు. ఎంఎల్ఎస్ పాయింట్ సందర్శిం చి రేషన్ షాప్ లకి సెప్టెంబర్ కోటాకి సంబంధించిన బియ్యాను త్వరగా పంపాలని ఇంచార్జిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి సంతోష్ కుమార్,తహసీల్దార్ ప్రకాష్ రావు, ఆర్ఐ శ్రావణి, ప్రధాన ఉపాధ్యాయులు కవిత, ఉపాధ్యాయులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ ఉద్యోగులకు ప్రగతి చక్ర అవార్డులు

**దేవరకొండ ఆర్టీసీ సిబ్బందికి ప్రగతి చక్ర అవార్డులు అందించిన సీఐ & డి ఎం**

**దేవరకొండ, ఆగస్టు 22(జనం సాక్షి)** దేవరకొండ ఆర్టీసీ డిపో పరిధిలో జూలై మాసానికి సంబంధించి ఉత్తమ సేవలు అందించి ఆదర్శంగా నిలిచిన ఉద్యోగులకు ప్రగతి చక్ర అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం డిపోలో శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సీఐ వెంకట్ రెడ్డి హాజరై మాట్లాడారు. ఆదర్శ ఉద్యోగులుగా నిలిచిన వారికి అవార్డులు అందజేసి అభినందనలు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ప్రయాణికులకు ఇదే స్ఫూర్తితో ఉత్తమ సేవలు అందిస్తూ ముందుకెళ్లాలన్నారు. ఆర్టీసీ ఉద్యోగులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి పోలీస్ శాఖ వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు మాట్లాడుతూ.. కండక్టర్లు, డ్రైవర్లు, ఇతర ఉద్యోగులు సమిష్టిగా పనిచేసి ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తూ ఆదర్శంగా నిలవడం అభినందనీయమన్నారు. ఇదేవిధంగా ఇకముందు కూడా ఉత్తమ సేవలు అందిస్తూ ఆదర్శంగా నిలవాలని పలు సూచనలు చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, ఎం.ఎఫ్ వెలుగు కృష్ణయ్య వెల్ఫేర్ బోర్డు మెంబర్లు పాపరాజు, సమద్ మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

